విశాలాంధ్ర

తిరుపతి జిల్లా

చిత్తూరు జిల్లా

శనివారం 07 డిసెంబర్ 2024 8 పేజీలు

రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్.అంబేద్కంకు కలెక్టర్ నివాళి

విశాలాంధ్ర-తొట్టంబేడు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక ఆర్టీసీ బస్ స్టేషన్ కూడలి వద్ద గల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహా నికి నేటి శుక్రవారం ఉదయం జిల్లా కలెక్టర్ డాక్టర్.ఎస్.వెంకటేశ్వర్ సంబంధిత అధికారులతో కలిసి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

2

కార్మికుల భద్రతే...

కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

- భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలి
- జిల్లాలో ఈఎస్ఐ ఆసుపత్రి నిర్మాణానికి ఉన్న అవకాశాలను పరిశీలిస్తాం
- రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్, ఈఎస్ఐ ఆరోగ్య సేవల మంత్రి వాసంశెట్టి సుభాష్

వార్త 2లో

రేషన్ కార్డుల కోసం...

జనం నిరీక్షణ

- సంక్రాంతికి కొత్తవి అనుమానమే

విశాలాంధ్ర-తొట్టంబేడు : ప్రభుత్వ సంక్షేమ పథకాలకు ఎంతో కీలకమైన రేషన్ కార్డుల కోసం పేద, మధ్య తరగతి ప్రజలు నిరీక్షిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఆరు నెలలు దాటుతున్నా... రేషన్ కార్డుల గురించి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు ఇస్తామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెళ్ల మనోహర్ పలు సందర్భాల్లో చెప్పారు. ఇందులో భాగంగా ఈ నెల 2వ తేదీ నుంచి కొత్త రేషన్ కార్డులకు దరఖాస్తులు స్వీకరిస్తారని సామాజిక మాధ్యమాల్లో జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఇందుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ప్రస్తుత పరిస్థితిని బట్టి చూస్తే... సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం అనుమానమే. కొత్త కార్డులు, స్ప్లిట్ కార్డులు, ఉన్న కార్డుల్లో సభ్యుల చేర్పులు, తొలగింపులు, చిరునా మాల మార్పుల కోసం రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు 3.40లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అర్హులైన పేద లంద రికీ కొత్త కార్డులు మంజూరు చేస్తామని కూటమి ప్రభుత్వ పెద్దలు గొప్పగా ప్రకటి ంచారు. గత ప్రభుత్వం వైసీపీ రంగులతో ఇచ్చిన పాతకార్డులను తొలగించి, వాటి స్థానం లో కొత్తకార్డులను అందించేందుకు డిజైన్‌పై కసరత్తు కొనసాగుతోందని... త్వర లోనే కొత్తకార్డులను మంజూరు చేస్తా మని కూటమి ప్రభుత్వం చెబు తోంది. అందుకనుగుణంగా పౌరస రఫ రాలశాఖ అధికారులు కార్డుల డిజైన్‌పై ఇప్పటికే కసరత్తు పూర్తిచేసి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించారు. దీపావళి కానుకగా ఉచిత గ్యాస్ సిలిండర్లను అందించిన ప్రభుత్వం... సంక్రాంతి కానుకగా రాష్ట్రం లో అర్హులైన పేదలందరికీ

కొత్త రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియను నిరంతరాయంగా కొనసాగిస్తామని గతంలో వైసీపీ చెప్పింది. వారు చెప్పినట్లుగానే కొంతకాలం ఈ ప్రక్రియ కొనసాగాంచారు. అయితే ఆ తరువాత ఆరు మాసాలకు ఓసారి మంజూరు చేసే విధంగా చేశారు. ఈ హామీ కూడా అమలు చేయకుండా వైసీపీ ప్రభుత్వం అప్పట్లో చేతులెత్తేసింది. ఈ కారణంగా రాష్ట్రంలో కొత్తగా పెళ్లిళ్లు చేసుకుని వేరు కాపురాలు పెట్టుకున్న జంటలు... గత ప్రభుత్వంలో రాజకీయ కారణాలతో రేషన్ కార్డులు మంజూరు కానివారు వేల సంఖ్యలో కొత్త కార్డుల కోసం ఎదురుచూస్తున్నారు.

2లో

రైతు నష్టపోయిన పంటలకు ప్రభుత్వం

నష్టపరహారం చెల్లించాలి

- ఏపీ రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏ రామానాయుడు

తిరుపతి, చిత్తూరు జిల్లాలలో ఏనుగుల నుండి రైతులను ,రైతులు వేసుకున్న పంటను కాపాడండి లేనిపక్షంలో ప్రత్యక్ష ఆందోళనకు రైతు సంఘం సిద్ధం పది రోజులుగా చిత్తూరు, తిరుపతి జిల్లాలలో ఏనుగుల గుంపు రైతు పొలాలపై పడి పంటలను ధ్వంసం చేస్తూ ఉంటే ఫారెస్టు రెవెన్యూ అధికారులు ఎవరికి ఊడిగం చేస్తున్నారన్నారు.

వార్త మెయిన్‌లో

వన సంరక్షణ సమితి సభ్యులకు

వాటా నగదు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర - తిరుపతి: వన సంరక్షణ సమితి సభ్యులకు షేర్ అమౌంట్ పంపిణీ చేయాలని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రికి ఆనం రామనారాయణరెడ్డి, వెంకటగిరి నియోజక వర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణకి వినతి పత్రం ఇవ్వడం జరిగినది. తిరుపతి

2

వైభవంగా శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం

2

కనులవిందుగా సిరుల తల్లికి స్నపన తిరుమంజనం

పద్మ పుష్కరిణి స్నానంతో తన్మయుత్వం చెందిన భక్తులు

జనం నిరీక్షణ

(మొదటి పేజీ తరువాయి) కొత్త రేషన్ కార్డులకు, ఇతర సర్వీసులకు ఈనెల 2వ తేదీ నుంచే దరఖాస్తులు చేసుకునేందుకు అవకాశం కల్పిస్తుందంటూ విపరీతంగా సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేశారు. క్షేత్ర స్థాయిలో అధికారిక వర్గాలు సైతం ఈ ప్రచారం నమ్మారు. ఈ ప్రచారంతో కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురు చూస్తున్న వారంతా దరఖాస్తులు చేసుకునేందుకు గ్రామ, వార్డు సచివాలయాల చుట్టూ తిరుగుతున్నారు. కానీ దీనికి సంబంధించి ఇంతవరకు ప్రభుత్వం నుంచి ఎలాంటి అధికారిక ఉత్తర్వులు వెలువడలేదు. దరఖాస్తులు చేసుకో వడానికి ఆప్షన్ కూడా ఇవ్వలేదు. దీంతో పేద, మధ్య తరగతి ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నుంచి సంక్షేమ పథకం ఏది రావా లన్నా... రేషన్ కార్డు చాలా కీలకం. ఈ కార్డుల మంజూరులో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందున రాష్ట్ర వ్యాప్తంగా లక్షలాది పేద, మధ్య తరగతి కుటుంబాలు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దూరం అవుతున్నాయి. చంద్రబాబు హామీ ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలు చాలా వరకు రేషన్ కార్డుతో ముడిపడి ఉన్నాయి. కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయక పోవడం వలన పేదలు లబ్ది పొందలేక పోతున్నారు. ఈ ప్రభావం విద్యార్థుల చదువుపై కూడా పడుతోంది. ప్రభుత్వం ఇకనైనా స్పందించి కొత్తరేషన్‌కార్డుల మంజూరుకు అనుమతి ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

డా. బి.ఆర్.అంబేద్కర్‌కు కలెక్టర్ నివాళి

(మొదటి పేజీ తరువాయి) భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని కొని యాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ గారి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నేటి యువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో తిరుపతి రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, జిల్లా సాంఘిక సంక్షేమ మరియు సాధికార అధికారి చెన్నయ్య, జిల్లా బిసి సంక్షేమ అధికారి చంద్ర శేఖర్, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాల కొండయ్య, వివిధ సంఘాల నాయకులు, తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం

విశాలాంధ్ర - తిరుపతి : కార్మికుల భద్రతే తమ కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర కార్మిక, పరిశ్రమలు, బాయిలర్స్ మరియు ఈఎస్ఐ ఆరోగ్య సేవల శాఖామాత్యులు మంత్రివర్యులు వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ లోని మీటింగ్ హాల్ నందు సేఫ్టీ వెల్ఫేర్ ఆఫ్ వర్కర్స్, ఇతర అంశాలు, పరిశ్రమల శాఖపై కలెక్టర్ డా.ఎస్. వెంకటేశ్వర్‌తో కలిసి మంత్రి వాసంశెట్టి సుభాష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ.. పరిశ్రమల యాజమాన్యం, కార్మికులు తమకు రెండు కళ్ళులాంటివన్నారు. భద్రత పట్ల పరిశ్రమల యాజమాన్యాలు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ తో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ కు కూడా అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, ఆరోగ్యం పట్ల ఈ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందన్నారు. తాను ఈ శాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టి సుమారు 6 నెలలు సమయం అవుతు న్నదని, ఈ ఆరు నెలల సమయంలో తన శాఖలోని, వివిధ విభాగాల పనితీరు మదింపు వేసుకుని, జిల్లాల వారీగా సమీక్షలు నిర్వహిస్తూ ఈ రోజు తిరుపతికి రావడం జరిగిందన్నారు. కార్మికుల భద్రత, సంక్షేమం, వారి ఆరోగ్యము ఇవన్నీ పర్యవేక్షించుకుంటూ, ముఖ్య మంత్రి ఆలోచన ప్రకారం సులభతర వాణిజ్యమే కాకుండా, వేగవంత వాణిజ్యానికి తమ పరిధిలోని విభాగాలను సంసిద్ధం చేస్తున్నామన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల %ఱూ×% ఆసుపత్రులకు రావలసిన సుమారు 610 కోట్ల రూపాయలు కేంద్ర నిధులు వెనక్కు వెళ్ళాయని అన్నారు. పరిశ్రమలకు అవసరమయ్యే వృత్తి నిపుణుల సంఖ్య మేరకు జిల్లాలో కలెక్టర్ వారికి తెలిపితే స్థానికులకు సదరు అంశంలో స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమం ద్వారా శిక్షణ అందించి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అవకాశాలు మెండుగా ఉన్నాయన్నారు. రాష్ట్రానికి తాము పరిశ్రమలను ఆహ్వానిస్తామని, పరిశ్రమలకు ఎటువంటి భయాందోళనలు లేకుండా పనిచేసుకునే వాతావరణం కల్పిస్తామని, దీనికోసం మా శాఖ ద్వారా ఎంత చెయ్యగలమో, అంతకంటే ఎక్కువ చేసేందుకు వెనుకాడమన్నారు. అందుకు ప్రతిగా, యాజమాన్యాల నుంచి ఆశించేది ఒక్కటేనని, అవి వారి దగ్గర పని చేసే కార్మికులకు, వివిధ చట్టాల ద్వారా వారికి ఏవైతే ప్రయోజనాలు ఉన్నాయో, అవన్నీ అమలు అయ్యేట్లు చూడాల్సిందిగా కోరుతున్నామన్నారు. ప్రతి పరిశ్రమల యాజమాన్యం ముఖ్యంగా కర్మాగారాలలో పనిచేసే కార్మికుల భద్రతపట్ల మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కార్మికులు వారి కర్మాగారాల్లో పనిచేస్తున్నారు అంటే, వారికి వారి యాజమాన్యాల మీద ఎంతో నమ్మకం ఉంటుందని, వారి భద్రతను, ప్రాణాలను యాజమాన్యాల చేతుల్లో పెడుతున్నట్లు భావిస్తారని, కావున వారి నమ్మకాన్ని వమ్ము చేయరాదన్నారు. కార్మికులకు ఇవ్వవలసిన వ్యక్తిగత భద్రతా పరికరాలు, షూస్, హెల్మెట్, మాస్కులు లాంటి అన్ని పరికరాలను యాజమాన్యాలు ఇవ్వాలని, వాటిని ధరించడం ద్వారా కలిగే ప్రయోజనాలను కార్మికులకు తెలియజెప్పాలన్నారు. కార్మికులకు పని విధానంలో మెళుకువలు నేర్పాలన్నారు. ముఖ్యంగా కాంట్రాక్టు కార్మికులు ఎక్కువ ప్రమాదాలకు లోనవుతున్న దృష్ట్యా వారికి శిక్షణ ఇవ్వాలని, కంపెనీ కార్మికులతో సమానంగా వారికి భద్రతలో ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. అలాగే వారికి కూడా భద్రతా కమిటీ సమావేశాల్లో పాల్గొనేలా చేసి ప్రమాదలపై అవగాహన కల్పించాలన్నారు.

వాటా నగదు పంపిణీ చేయాలి

(మొదటి పేజీ తరువాయి) జిల్లాలో 2023 సంవ త్సరంలో జామాయిల్ ప్లాంటేషన్లు 150 వన సంరక్షణ సమితుల్లో డిఅటి చేయడం జరిగింది. జామాయిల్ ప్లాంటేషన్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని వివిఎస్ సభ్యులందరికీ 50 శాతం సుమారు రూ.20 కోట్లు వరకు డబ్బులు పంపిణీ చేయవలసి ఉన్నది. కానీ ఇంతవరకు పంపిణీ చేయలేదు. ఎఫ్‌డిఏ అకౌంట్ నుండి వన సంరక్షణ సమితి అకౌంట్లకు బదిలీ చేయించాలని మంత్రికి వెంకటగిరి ఎమ్మెల్యేకి విన్నవించడం జరిగినది. మంత్రివర్యులు మరియు ఎమ్మెల్యే డీఎఫ్ఓ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చేస్తామనిహామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి, ఏఐటిసి జిల్లా కార్యదర్శి కె.రాధాకృష్ణ, వన సంరక్షణ సమితుల జిల్లా కార్యదర్శి పి.బాలకృష్ణ, వివిఎస్ చైర్ పర్సన్ విష్ణు, వివిఎస్ సభ్యులు వీధి వ్యాపార సంఘ అధ్యక్షులు మునేంద్ర, ఏఐవైఎఫ్ జై కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

అమ్మవారి పంచమీ తీర్థం

విశాలాంధ్ర -తిరుపతి : శ్రీ పద్మావతి అమ్మవారు అవతరించిన పంచమి తిథిని పురస్కరించుకుని కార్తీక బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం పంచమీ తీర్థం(చక్రస్నానం) అశేష భక్తజనవాహిని మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. పద్మ పుష్కరిణిలో స్నానం ఆచరించిన భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వాన్ని పొందారు. ఉదయం 7 నుండి 8 గంటల వరకు శ్రీ పద్మావతి అమ్మవారు పల్లకిలో ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను అనుగ్రహించారు. అనంతరం అమ్మవారికి ఆస్థానం నిర్వహించి ఉత్సవర్లను ఊరేగింపుగా పంచమీ తీర్థ మండపానికి వేంచేపు చేశారు. అమ్మవారికి శ్రీవారి కానుక శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం సందర్భంగా శ్రీ వేంకటేశ్వర స్వామివారు కానుకలు పంపారు. రూ.1.11 కోట్ల విలువ చేసే 3 కేజీల బరువు గల బంగారు పాండియన్ కిరీటం, డైమండ్ నక్లెస్, రెండు డైమండ్ గాజులు, డైమండ్ కమ్మల జత, బంగారు గజలక్ష్మి పథకం సారెతో పాటు తిరుపతి పురవీధులలో ఊరేగింపుగా తీసుకొచ్చి అమ్మవారికి అలంకరించారు. శోభాయమానంగా సిరుల తల్లి స్నపనతిరుమంజనం కంకణబట్టర్ శ్రీనివాసచార్యులు ఆధ్వర్యంలో పంచమి తీర్థ మండపంలో అమ్మవారికి, చక్రత్తాళ్వార్‌కు ఉదయం 10 నుండి 11.45 గంటల వరకు వేడుకగా స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంలతో విశేషంగా అభిషేకం చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి అలంకరించిన పూలమాలలు, కిరీటాలు భక్తులకు కనువిందు చేశాయి. వట్టి గింజలు, పసుపు గడ్డలు, వట్టి వేరు, బ్లాక్ గ్రేప్స్, రోజ్ పెడల్స్, తులసి మాలలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమిళనాడులోని తిరుపూర్‌కు చెందిన దాతలు ఈ మాలలను విరాళంగా అందించారు. ఆకట్టుకున్న ఫలపుష్పం మండపంపంచమి తీర్థం సందర్భంగా పంచమి మండపం వద్ద ఏర్పాటు చేసిన ఫలపుష్ప మండపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ఇందులో ఆస్ట్రేలియా ఆరంజ్, తామర పూలు, రోజాలు, లిల్లీలు, 25 వేల కట్ ఫ్లవర్స్, 1.5 టన్నుల సాంప్రదాయ పుష్పాలతో గార్డెన్ సిబ్బంది అత్యంత సుందరంగా తీర్చిదిద్దారు. ఉదయం 12.15 నుండి 12.20 గంటల మధ్య పంచమి తీర్థం (చక్రస్నానం) ఘట్టం ఘనంగా జరిగింది. చక్రత్తాళ్వార్‌తో పాటు పెద్ద సంఖ్యలో వచ్చిన భక్తజనం పద్మ పుష్కరిణిలో పుణ్యస్నానాలు ఆచరించారు. కాగా రాత్రి 7.30 గంటలకు బంగారు తిరుచ్చి వాహనంలో అమ్మవారి ఉత్సవర్లను ఊరేగించనున్నారు. అనంతరం రాత్రి 10 నుండి 11 గంటల వరకు శాస్త్రోక్తంగా ధ్వజావరోహణం జరుగనుంది. ఈ కార్యక్రమంలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్ద జీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్ స్వామి, టీటీడీ ఛైర్మన్ బి.ఆర్.నాయుడు, ఈవో జె.శ్యామలరావు దంపతులు, అదనపు ఈవో వెంకయ్య చౌదరి, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, చంద్రగిరి ఎంఎల్ఏ పులివర్తి నాని, బోర్డు సభ్యులు భాను ప్రకాష్ రెడ్డి, శాంతా రామ్, నన్నపనేని సదాశివరావు, ఎస్. నరేష్ కుమార్, జేఈవోలు వీరబ్రహ్మం, గౌతమి, సివిఎస్‌వో శ్రీధర్, ఆలయ డిప్యూటీ ఈవో గోవిందరాజన్, ఏవీఎస్వో సతీష్ కుమార్, ఏఈఓ దేవరాజులు, ఆలయ అర్చకులు బాబు స్వామి, సూపరింటెండెంట్ రమేష్, శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు చలపతి, సుభాష్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. డిసెంబరు 7న పుష్పయాగం డిసెంబరు 7వ తేదీ శనివారం సాయంత్రం 5 నుండి రాత్రి8గంటలవరకుఆలయంలో పుష్పయాగం వైభవంగా జరుగనుంది.

మానవతా దృక్పథంతో
దహన సంస్కారాలకు 5 వేలు ఆర్థిక సాయం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం తుమ్మలగుంట గ్రామ పంచాయతీ పరిధిలోని ఆది ఆంధ్రవాడ నివాసి అయిన టి.వెంకటేష్ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటు టీడీపీ ప్రచార కార్యదర్శి దొడ్డ కరుణాకరరెడ్డి వెంకటేష్ పార్థివ దేహాన్ని సందర్శించి నివాళి అర్పించి, కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. దహన సంస్కారాలకు 5వేలు ఆర్థిక సాయం చేశారు. వెంకటేష్ ఇళ్లు మరమ్మత్తులకు నోచుకోవడంతో ఇంటికి మరమ్మత్తులు చేయిస్తానని, ఇద్దరు కుమార్తెలకు ప్రైవేటు సంస్థల్లో ఉద్యోగం కల్పిస్తానని భరోసా కల్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ కుటుంబ సభ్యులు దొడ్డ కరుణాకరరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

సోమల మండలంలో రెవెన్యూ సదస్సులు ప్రారంభం

విశాలాంధ్ర - సోమల : సోమల మండలం లో రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు డిసెంబర్ 6 వ తేది నుండి జనవరి 2 వ తేది వరకు షెడ్యూల్ ప్రకారం అయన గ్రామ సచివాలయం వద్ద తహసీల్దార్, ఆర్ ఐ, వి. ఆర్ ఓ, మరియు సర్వేయర్ అలాగే ప్రజా ప్రతి నిధులు సమక్షంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని సోమల మండలం తహసీల్దార్ బెన్ని రాజ్ విలేకరుల కు తెలిపారు. ఈ క్రమంలో శుక్రవారం తొలిరోజు 81.చిన్న ఉప్పర పల్లి లో నిర్వహించిన గ్రామ సదస్సు ల లో వివిధ సమస్య లపై 64 వచ్చినట్లు అధికారులు తెలిపారు. రైతులు, ప్రజల సమస్య ల ను స్వీకరించిన పిమ్మట రెవిన్యూ సదస్సు లు ముగిసిన 45 రోజులు కు ప్రభుత్వ అధికారులు పరిష్కారం చూపుతారని తెలిపారు. ప్రజలు ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశం ను సద్వినియోగం చేసుకో వాలని తహసీల్దార్ బెన్ని రాజ్ తెలిపారు ఈ కార్యక్రమం లో తహసీ ల్దార్ బెన్ని రాజ్ ఆర్. ఐ. శుబుక్తుల్లా, సర్వేయర్ షా ఇవాజ్, జశ్వంత్ రాయల్, మహేష్ వివిధ శాఖల అధికారులు సదస్సుకు హాజరు అయ్యారు.

'ఉపాధి'లో రూ.1,36 లక్షలు రికవరీ

కాసారం క్షేత్ర సహాయకుడు సస్పెన్షన్

విశాలాంధ్ర-తొట్టంబేడు: తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన ఉపాధి హామీ ప్రజావేదికలో రూ.1,36,298లు రికవరీ చేశారు. ఉపాధి పనుల్లో నిబంధనలు ఉల్లంఘించిన కాసరం క్షేత్ర సహాయకుడు బాలసుబ్రహ్మణ్యంను సస్పెండ్ చేశారు. తొట్టంబేడు మండలంలో 17వ విడత సామాజిక తనిఖీ ఇటీవల నిర్వహించారు. ఇందుకు సంబంధించి నిర్వహించిన ప్రజావేదికకు ఎంపీడీవో సురేంద్రనాథ్ అధ్యక్షత వహించారు. ఈ వేదికకు డ్వామా పథక సంచాలకులు శ్రీనివాస ప్రసాద్, ఏపీడీ ప్రేమ్ కుమార్, స్టేట్ రిసోర్స్ పర్సన్ వెంకయ్య, జిల్లా విజిలెన్స్ అధికారి శివయ్య తదితరులు విచ్చేశారు. మండలంలోని 27 పంచాయతీల్లో గత ఆర్థిక సంవత్సరానికి రూ.7,12,84,262 నిధులు కేటాయించినట్లు అధికారులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ పనులపై సామాజిక తనిఖీ నిర్వహించగా... పలుచోట్ల నిబంధనలు ఉల్లంఘించినట్లు తేలిందన్నారు. కాసరం క్షేత్ర సహాయకుడు బాలసుబ్రహ్మణ్యం మస్టర్లలో ఒకే సంతకాలు ఉండడంతో పాటు కుటుంబ సభ్యుల పేర్లు కూడా ఉండడం గుర్తించామన్నారు దీంతో ఆయన్ను సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజావేదికలో రూ.1,36,298 రికవరీ చేసినట్లు ఏపీవో సుజాత తెలిపారు. పెనాల్టీ రూ.45,098 విధించినట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబేద్కర్ కు ఘన నివాళి..

విశాలాంధ్ర - వి.కోట: రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మండల కేంద్రంలో ని ఆయన విగ్రహానికి మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, దళిత నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ దేశ ప్రజలకు అంబేద్కర్ ఓటు అనే పదునైన కత్తి ఇచ్చారని ఆ కత్తి లాంటి ఓటుతో పోరాడి రాజపుతారో లేక ఆ ఓటు అమ్ముకొని బానిసలౌతారో తేల్చుకోవాలని పిలుపునిచ్చారని. ఈ సందర్భంగా ఆయన మాటలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎంపిపి యువరాజ్, వైస్ ఎంపీపీ లు లక్ష్మణ్ రెడ్డి, డాక్టర్ తమీం ఖాన్, తో పాటు దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు: కలెక్టర్

విశాలాంధ్ర -తిరుపతి : సంబంధిత సమస్యలపై రెవెన్యూ సదస్సులలో పరిష్కార దిశగా అన్ని చర్యలు తీసుకొని ఫలవంతంగా నిర్వహించాలని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. వడమాల పేట మండలం కల్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన రెవెన్యూ సదస్సు నందు నగరి ఎమ్మెల్యే గాలి భాను ప్రకాష్ తదితర సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈనెల 6వతేదీ నుండి వచ్చే నెల జనవరి 8వ తేదీ వరకూ 33 రోజులు రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని, మనం గమనిస్తే పీజీఆర్ఎస్ ఫిర్యాదులు అన్నిటిలో 60 శాతం పైగా రెవెన్యూ సమస్యలు ఉన్నాయని ముఖ్యమంత్రి రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారు అని, సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. గ్రామంలోని రెవెన్యూ సంబంధిత, భూములకు, కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో అధికారులు అందరూ గ్రామానికే వచ్చి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని వారి గ్రామంలోని రెవెన్యూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు సమర్పించి పరిష్కారం పొందాలని సూచించారు. ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22 తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగపడుతుందని, తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వి.ఆర్.ఓ.,మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి,అవసరమైన చోట్ల అటవీ, దేవాదాయ శాఖ,వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. రెవెన్యూ సదస్సులలో అర్జీలు రాయడానికి రాని వారి కొరకు ప్రత్యేకంగా అర్జీలు రాసేందుకు ఏర్పాటు చేసామని అన్నారు. సదరు సదస్సులలో రెవెన్యూ అంశాలే కాకుండా ఏవైనా ఇతర సమస్యల అర్జీలు వస్తే వాటిని కూడా స్వీకరించాలని తెలిపారు. సదస్సులో అందిన ఫిర్యాదులు 45 రోజుల లోపల పరిష్కరించడం జరుగుతుందని, జనవరి నెలలో సంక్రాంతి తర్వాత కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ల ప్రక్రియ ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు చేపడతామని తెలిపారు. ఎంఎల్ఏ గాలి భాను ప్రకాష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీ లలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ సమావేశంలో తాసిల్దార్ జరీనా బేగం ఎంపీడీవో శేషగిరిరావు, జెడ్పిటిసి మురళీధర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ధనుంజయ నాయుడు, లక్ష్మీ ప్రసన్న పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర - సూళ్లూరు పేట: సూళ్లూరుపేట మన్నారు పోలూరు గ్రామ సచివాలయం నందు వట్రపాలెం మరియు పడమటి కండ్రిగ గ్రామములకు సంబందించి రెవెన్యూ సదస్సులు కార్యక్రమాన్ని నిర్వహించారు. పై కార్యక్రమంలో సూళ్లూరుపేట శాసన సభ్యులు నెలవల విజయశ్రీ రెవెన్యూ డివిజనల్ అధికారి కిరణ్మయిలు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. పై కార్యక్రమంలో తహశీల్దార్ నరసింహారావు సూళ్లూరు పేట, మునిసిపల్ కమీషనర్ చిన్నయ్య, సూళ్లూరుపేట సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సాధారణ సమావేశం

విశాలాంధ్ర -చిత్తూరు : చిత్తూరు నగరపాలక సంస్థ కౌన్సిల్ సాధారణ సమావేశం శనివారం జరుగుతుందని నగర మేయర్ ఎస్ అముద ఒక ప్రకటనలో తెలిపారు. నగరపాలక కౌన్సిల్ సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యే ఈ సమావేశానికి ఎక్స్ అఫీషియో సభ్యులు, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు నగరపాలక సంస్థ అధికారులు హాజరుకావాలని తెలిపారు.

పంటల సాగులో వైవిధ్యం అవసరం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: పంటల సాగులో వైవిధ్యం అవసరమని వ్యవసాయ శాఖ జిల్లా ట్రైనింగ్ కో-ఆర్డినేటర్ భాస్కరయ్య అన్నారు. శ్రీకాళహస్తి డివిజను పరిధిలోని రైతు సేవ కేంద్రాల సిబ్బందికి ఏపీ సీడ్స్ సమావేశ మందిరంలో శుక్రవారం శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా బాస్కరయ్య మాట్లాడుతూ వరితో పాటు ఆరుతడి పంటలుగా కూరగాయలు, పూలు, పండ్లసాగు, పట్టు పరిశ్రమ చేపట్టుటకు రైతును ప్రోత్సహించాలన్నారు. వ్యవసాయ, అనుబంధ శాఖల పథకాల గురించి సిబ్బంది అవగాహన పెంచుకుని అవి రైతులకు అందేలా సహాయ పడాలని కోరారు. పట్టు పరిశ్రమ శాఖ రైతులకు అందిస్తున్న పథకాలు, సేవలు,గురించి శ్రీకాళహస్తి సెరికల్చర్ అధికారి కళ్యాణి సిబ్బందికి వివరించారు. పట్టు పరిశ్రమ ద్వారా ఎకరాకి మంచి సేల కు సరాసరి 40 నుంచి 50 వేల ఆదాయం సులభంగా పొందవచ్చునని ఆమె తెలిపారు. రాస్ కృషి విజ్ఞాన కేంద్రం అధిపతి డాక్టర్ శ్రీనివాసులు వేరుశనగలో చేపట్టవలసిన మేలైన యాజమాన్యం గురించి వివరించారు. వేరుశనగ సాగులో రకాలఎంపిక, అధిక సేంద్రియ ఎరువుల వినియోగం, ఏకకాలంలో ఛీడల నివారణతో వేరుశనగలో అధిక దిగుబడులు పొందవచ్చునని తెలిపారు. భోజనానంతర సెషన్ లో తొట్టంబేడు మండల వ్యవసాయ అధికారి సురేంద్రరెడ్డి భూసార పరీక్షలు, భూసార యాజమాన్యం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ రమేష్ రెడ్డి, మండల వ్యవసాయశాఖ అధికారులు పాల్గొన్నారు.

పంచమి సందర్భంగా సర్పంచ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - తిరుపతి రూరల్ : తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి సందర్భంగా అమ్మవారి భక్తులకి గురు వారం సాయంత్రం ఐదు వేల మందికి పొంగలి వడ, శుక్రవారం ఉదయం ఐదు వేల మందికి పొంగలి, వడ శుక్రవారం 25 వేల మందికి భోజనంని తిరుచానూరు సర్పంచ్ కె.రామచంద్రా రెడ్డి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ తిరుచానూరు సర్పంచ్ రామచంద్రా రెడ్డి గొప్ప అన్నదాత ప్రతి ఏడాది పంచమి నందు,ప్రతి శనివారం అమ్మవారి భక్తులకి అన్నదానం చేయడం గొప్ప కార్యమన్నారు. ఈ కార్యక్రమంలో తిరుచానూరు మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ శ్రీధర్ రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసి నరేష్ రెడ్డి, వేమూరు ఎంపిటిసి బి.యోగనంద రెడ్డి, తిరుచానూరు ఎంపిటిసి లు, వార్డు సభ్యులు,ఆర్ ఆర్ యూత్, వైసిపి నాయకులు, అమ్మవారి భక్తులు పాల్గొన్నారు.

డిప్యూటీ డిఈవోగా సనత్ కుమార్

విశాలాంధ్ర- గూడూరు: గూడూరు మండల విద్యాశాఖ అధికారి-1గా పని చేస్తున్న సనత్ కుమార్ శుక్రవారం డిప్యూటీ డిఈఓగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. అనంతరం కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

చెరివి,ఇరుగులంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాలు

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడు మండలం చెరివి, ఇరుగులం గ్రామాల్లో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని శుక్రవారం నిర్వహించారు. చిన్నపాండూరు పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ అనిత పర్యవేక్షణలో స్విమ్స్ శ్రీ బాలాజీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అంకాలజీ వైద్యులు డాక్టర్ హరిత, డాక్టర్ పద్మావతి బృందం రోగులను పరీక్షించి పింకు బస్సు ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించారు. మహిళలు,పురుషులు అధిక సంఖ్యలో తరలివచ్చి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్విమ్స్ అంకాలజీ పిఆర్ఓ చంద్ర మోహన్, సత్యవేడు ఎంపీడీవో చంద్రశేఖర్, సర్పంచులు శేఖర్,రత్నమ్మ, పంచాయతీ కార్యదర్శులు హరీష్,రాజేష్,పిహెచ్ఎన్లు రాణెమ్మ, పవనకుమారి, ఎంఎల్ హెచ్పి దీపిక,ఏఎన్ఎంలు ఎస్.కోకి,శ్రీజ,స్థానిక వైద్య సిబ్బంది,అంగన్వాడీ సిబ్బంది,ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరులో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

విశాలాంధ్ర -చిత్తూరు : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు చిత్తూరులో ఘనంగా నిర్వహించారు. నగరంలోని దర్గా సర్కిల్ లోని బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి భారత కమ్యూనిస్టు పార్టీ దళిత హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు అంబేద్కర్ ఆశయాలను, అంబేద్కర్ ఆలోచన విధానాన్ని కొనసాగిస్తాం జోహార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి జోహార్ జోహార్ అని నినాదించారు ఈ కార్యక్రమంలో సిపిఐ చిత్తూరు జిల్లా కార్యదర్శి యస్ నాగరాజు, డిహెచ్పిఎస్ చిత్తూరు జిల్లా అధ్యక్షులు వి.దామోదరం, జిల్లా కార్యదర్శి టి .సి.మహేష్ ,సిపిఐ నాయకులు కె. మణి, విసి గోపీనాథ్, దాసరి చంద్ర, ఎం విజయ్ కుమార్, రమాదేవి, ఎ.కవిత,వి.కోమల, పి.గజేంద్రబాబు తదితరులు పాల్గొన్నారు. అలాగే సాంఘిక సంక్షేమ శాఖ డిడి రాజలక్ష్మి, చిత్తూరు నగరపాలక కమిషనర్ నరసింహ ప్రసాద్ వివిధ సంఘాల ప్రతినిధులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.

ప్రొఫెసర్ చంగయ్యపై దాడిచేసిన వారిని అరెస్టు చేయాలి

- అఖిలపక్ష ప్రజాసంఘాల డిమాండ్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవన్ లో శుక్రవారం జరిగిన అఖిలపక్ష ప్రజాసంఘాల రౌండ్ టేబుల్ సమావేశంలో శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రొఫెసర్ చెంగయ్యపై మతోన్మాద బజరంగ్ దళ్ రౌడీలు దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. దాడి జరిగి నాలుగు రోజులవుతున్నప్పటికీ దోషులను అరెస్టు చేయడంలో పోలీసు అధికారులు ఎందుకు అలసత్వం వహిస్తున్నారో అర్థం కావడం లేదని తెలిపారు. డిపార్ట్మెంట్ లో విధులు నిర్వహిస్తున్న ప్రొఫెసర్ పై దాడి చేయడం,కారును ధ్వంసం చేసిన వీడియోలు ఉన్నాయి.పోలీసుల సమక్షంలో జరిగిన ఘటనపై యూనివర్సిటీ అధికారులు ఫిర్యాదు చేసినప్పటికీ ఇప్పటివరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఈ సమావేశంలో ఆర్పిఐ దక్షిణ భారత అధ్యక్షులు పి.అంజయ్య, అంబేద్కర్ భవన్ ఛైర్మన్ పరమశివం, సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, అంబేద్కర్ అకాడమీ చైర్మన్ ధన శేఖర్, టీటీడీ ఉద్యోగ సంఘాల నాయకులు ప్రసాదరావు, టీటీడీ కో-ఆపరేటివ్ బ్యాంకు ఉపాధ్యక్షులు మహేష్, యూనివర్సిటీ విద్యార్థి నాయకుడు సదా, సిపిఎం నగర కార్యదర్శి కే వేణుగోపాల్, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ శ్రీనివాసులు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బి రవి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి - నివాళులర్పించిన ఎమ్మెల్యే

విశాలాంధ్ర - సూళ్లూరుపేట : సూళ్లూరు పేట బస్టాండ్ సెంటర్ లోని డాక్టర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఆయన వర్ధంతిని ఘనంగా జరుపుకున్నారు,ఈ సందర్భముగా బస్టాండ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ చేతులు మీదుగా పూలమాలలు వేసి ఘనంగా నివాళి సమర్పించారు. అంబేద్కర్ అమర్ రహే అంటూ నినాదాలు చేశారు ఈసందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ విదేశాలు తిరిగి అంబేద్కర్ గారు రాజ్యాంగాన్ని రాసి అగ్రవర్గాలతో సమానముగా వెనకబడిన వారు ఎదగడానికి రిజర్వేషన్లు కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కన్వీనర్ తాడిపత్రి ఆదినారాయణ రెడ్డి, జనసేన ఇంచార్జి ఉయ్యాలా ప్రవీణ్, టీడీపీ అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి,పట్టణ కార్యదర్శి కిషోర్, సెల్ అధ్యక్షులు కుదిరి పెంచలయ్య,బుజ్జి, అలవల శ్రీనివాసులు అలాగే ఎమ్మెల్యే భర్త పార్థసారథి, దంతాల రవి , కొమరంజేరి శ్రీధర్, బెజవాడ విజయమ్మ , ఆవుల దాస్ తదితరులు పాల్గొన్నారు.

కాణిపాకం ఆలయ నూతన ఈవోగా పెంచల కిషోర్

విశాలాంధ్ర-చిత్తూరు: సామాన్య భక్తులకు మెరుగైన దర్శనం కల్పించడమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తానని అందరి తోడ్పాటుతో కాణిపాకం ఆలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధికి కృషి చేస్తానని కాణిపాకం ఆలయ నూతన ఈవో పెంచల కిషోర్ తెలిపారు. కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నూతన ఈవోగా పెంచల కిషోర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ముందుగా ఆలయానికి చేరుకున్న ఈవో పెంచల కిషోర్‌కు ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం ఏర్పాట్లు చేశారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం స్వామివారి చిత్రపటంను అందజేశారు. అనంతరం వేద పండితుల వేదమంత్రోచ్చారణల మధ్య ఆయన ఈవోగా బాధ్యతలు చేపట్టారు అనంతరం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వం ఆదేశాల మేరకు తాను కాణిపాకం దేవస్థానం ఈవోగా బాధ్యతలు చేపట్టడం జరిగిందన్నారు. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీమోహన్, ఆలయ ఉభయ దారులు, ఆలయ అధికారులు సిబ్బంది సహకారంతో ఆలయ అభివృద్ధికి ఒక భక్తుడిగా ఒక సేవకుడిగా పనిచేస్తానని, గతంలో తాను ఆర్డీవోగా పనిచేశానని తనకు ఉన్న అనుభవం మేరకు అందరితో కలిసి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని చెప్పారు.

భక్తులకు విస్తృతంగా అన్నప్రసాదాలు పంపిణీ

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో పంచమి తీర్థం సందర్భంగా టిటిడి అన్నప్రసాదం విభాగం విశేష సేవలు అందించినట్లు భక్తులు హర్షం వ్యక్తంచేశారు. తమిళనాడు, కర్నాటక, ఉమ్మడి చిత్తూరు, కడప, నెల్లూరు జిల్లాల నుంచి వచ్చిన భక్తులకు తిరుచానూరులో నాలుగు హోల్డింగ్ పాయింట్లు ఏర్పాటు చేశారు. నవజీవన్ ఆసుపత్రి, పూడి, ఎస్వీ హైస్కూల్, తోళ్లప్ప గార్డెన్ లలో ఏర్పాటు చేసిన హోల్డింగ్ పాయింట్లులో దాదాపు వందకు పైగా అన్నప్రసాద కౌంటర్లు ఏర్పాటు చేశారు. హోల్డింగ్ పాయింట్లులో వేచియుండే భక్తులకు 5వ తేదీ రాత్రి నుంచి అన్నప్రసాదాలు, తాగునీరు, బాదంపాలు, కాఫీ, కదంబం, చెక్కెర పొంగలి, దద్దోజనం, బిస్కెట్లు, వెజిటబుల్ ఉప్మా పంపిణీ చేశారు. ఆయా హోల్డింగ్ పాయింట్లులో అక్కడే వేచి వుండేలా గ్యాలరీలు ఏర్పాటు చేశారు. టిటిడిలోని అన్ని విభాగాలు, పోలీసులు, శ్రీవారి సేవకులు సహకారంతో పంచమి తీర్థం సందర్భంగా లక్షకు పైగా భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దాదాపు 25 వేలకు పైగా బిస్కెట్ ప్యాకెట్ లను పంపిణీ చేశారు. శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాల విశేషాలను తిలకించేలా ఎల్ఈడీ స్క్రీన్ లను ఏర్పాటు చేశారు. భక్తులకు తాగునీరు, మొబైల్ మరుగుదొడ్లు, వైద్యం, ఆరోగ్య సేవలు అందించారు. టిటిడి కల్పించిన సౌకర్యాలుపై భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

జోరుగా టిడిపి సభ్యత్వం నమోదు



విశాలాంధ్ర-కార్వేటినగరం: కార్వేటినగరం మండలంలో బూత్ నెంబర్ 87లో టిడిపి సభ్యత్వం జోరుగా సాగుతున్నడంతో నాయకులు కార్యకర్తలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని డేటా అడ్వైజర్ కిషోర్ కుమార్ తెలిపారు. వంద రూపాయలు రుసుము చెల్లించి సభ్యత్వం నమోదు చేసుకుంటున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళలు మాట్లాడుతూ సంక్షేమం అభివృద్ధి చేయడంలో ఒక తెలుగుదేశం పార్టీకి సాధ్యమని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిటీ ఇన్చార్జ్ రవి యాదవ్, మండల ఉపాధ్యక్షులు సోమశేఖర్, బూత్ కన్వీనర్ షేక్.సంధాని తదితరులు పాల్గొన్నారు.

టాక్సీ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి

ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి

విశాలాంధ్ర-తిరుపతి: టాక్సీ కార్మికుల జనరల్ బాడీ సమావేశం బైరాగి పట్టణంలో గల ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు ఎన్.చంద్రశేఖర్ రెడ్డి హాజరైనారు. పెద్ద పెద్ద చదువులు చదువుకొని ఉద్యోగాలు రాక సొంత కాళ్లపై నిలబడదామని ఫైనాన్స్‌లో టాక్సీ లను కొనుగోలు చేసి ట్రాన్స్ పోర్ట్ రంగాన్ని ఉపాధిరంగంగా ఎంచుకొని వేలమంది ఈ రంగంలో పనిచేస్తున్నారు. వీరి వీరి సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదు పైగా విపరీతమైన వేధింపులు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిననూతన క్రిమినల్ చట్టాలు డ్రైవర్ల మెడకు ఉరి తాడుగా మారినాయి. ప్రమాదకర కొత్త క్రిమినల్ చట్టాలు పై కేంద్రమంత్రి గారు చట్టాలంటే డ్రైవర్లకు భయం లేదు అంటూ బహిరంగంగా విమర్శలు చేస్తున్నారు నెల అంతా కష్టపడి పనిచేస్తే వచ్చే డబ్బులు పెనాల్టీలకు. ఈ అమ్మాయిలకు కూడా సరిపోవటం లేదు మరి టాక్సీ కార్మికులు ఎలా బ్రతకాలి బిడ్డలను ఎలా చదివించుకోవాలి పిల్లలకు ఫీజులు ఎలా కట్టాలి ఇళ్లకు బాడుగలు ఎలా కట్టాలి అందుకే ఏఐటీయూసీ డిమాండ్ చేస్తోంది రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తోంది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయండి అని డిమాండ్ చేస్తుంది ఏదైతే వాహనాలు కొనుగోలుకు 15 శాతం రాయితీ కల్పిస్తామన్నారు. ఇన్సూరెన్స్‌ 50% రాయితీ కల్పిస్తామని హామీ ఇచ్చారు వాటిని అమలు చేయండి అని వాటితో పాటుగా సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసి కార్మికులకు 50 సంవత్సరములు దాచిన వారికి కేరళ ప్రభుత్వ సలహాలు 6000 రూపాయల పింఛను భవన నిర్మాణ కార్మికుల తరహాలో పిల్లల చదువులకు పెళ్లిళ్లకు ప్రసవాలకు. కుటుంబాలకు ఆర్థిక భరోసా కలిగించే విధంగా సంక్షేమ చట్టం ఉండాలని అందుకోసం ట్రాన్స్ పోర్ట్ రంగంలో పనిచేసే కార్మికులందరూ ఐక్యమై ఎర్రజెండా చేతబట్టి ఏఐటీయూసీ అడుగుజాడల్లో నడుసూ పోరాటాలకు సన్నద్ధం కండి.. సమస్యల పరిష్కారం అయ్యేంతవరకు. మన బాధలు తీరేంతవరకు ఎర్రజెండా నాయకత్వంలో అందరం కలిసి ఐక్యంగా పోరాడుదాం అని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి రైల్వే బాల అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ నగర అధ్యక్షులు కేవై రాజా మరియు ట్యాక్సీ యూనియన్ జిల్లా అధ్యక్షులు సురేష్ నగర నాయకులు ఎల్కే నాయుడు ఆర్‌వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

టిడిపి సభ్యత్వంతో కార్యకర్తల భవిష్యత్తుకు భరోసా

విశాలాంధ్ర-నాయుడుపేట: తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ఆర్థిక భరోసా కల్పించడం కోసం పార్టీ అధిష్టానం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టిం దని తెలుగుదేశం పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి నానబాల సుబ్బారావు, టిడిపి తిరుపతి పార్లమెంటు ఆర్గనైజింగ్ సెక్రటరీ బెరదవాడ నారాయణ, పట్టణ కార్యదర్శి మల్లాం రవి, దాసరి సాధికార సమితి సభ్యులు ఇమ్మిడిశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. సూళ్లూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ, మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ నెలవల సుబ్రహ్మణ్యం, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రఫీ ఆదేశాల మేరకు శుక్రవారం నాయుడుపేట మున్సిపాలిటీ పరిధిలోని జువ్వలపాలెంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ లు తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, నాయకులకు ప్రమాదవశాత్తు ఇబ్బందులు జరిగినప్పుడు ఆర్థిక భరోసా కల్పించడం కోసం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టారని తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంగా పనిచేసి సూళ్లూరుపేట నియోజకవర్గంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామసభలు: తహసీల్దారు సురేష్ బాబు

విశాలాంధ్ర-రేణిగుంట: తిరుపతి జిల్లా రేణిగుంట మండలంలో రెవెన్యూ సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రామ సభలు నిర్వహిస్తున్నామని రేణిగుంట తాసిల్దార్ సురేష్ బాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆదేశాల మేరకు మీ భూమి మీ హక్కు అనే నినాదంతో శుక్రవారం నుండి రేణిగుంట మండలంలో రెవెన్యూ సదస్సులు మొదలయ్యాయి. ఇందులో భాగంగా బాలపల్లి గ్రామం నందు అంగన్వాడి సెంటర్లో శుక్రవారం నాడు గ్రామస్తుల సమక్షంలో అధికారుల హాజరై రెవెన్యూ సదస్సును నిర్వహించడం జరిగింది. ఈ రెవెన్యూ సదస్సు నందు గ్రామస్తుల దగ్గర నుండి ఫిర్యాదులను స్వీకరించి వాటిని పిజిఆర్ఎస్ వెబ్ సైట్‌లో రెవెన్యూ సదస్సుల ట్యాబ్ కింద రిజిస్టర్ చేయబడుతుందని చెప్పారు.

స్విమ్స్‌లో బి.ఆర్.అంబేద్కర్ 68వ వర్ధంతి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ (స్విమ్స్) యూనివర్శిటిలో భారతరత్న డా.బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం స్విమ్స్ డైరెక్టర్ కార్యాలయ ఆవరణలో ఘనంగా నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా. రామ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్ ఆదేశాల మేరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా భారతరత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్ర పటానికి పుష్పాంజాలి ఘటించి నివాళులు అర్పించారు. స్విమ్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ.. అంబేద్కర్ రచించిన భారతరాజ్యాంగం ప్రపంచదేశాలకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు నిరుపమానమైనవన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి ఘన నివాళి

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: భారత రాజ్యాంగ రచయిత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 68వ వర్ధంతిని పురస్కరించుకొని తిరుపతి జిల్లా ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు శుక్రవారం ఎస్పీ క్యాంప్ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ప్రసంగించారు. భారత రాజ్యాంగ నిర్మాణ బాధ్యతలను అంబేద్కర్‌కి అప్పటి భారత ప్రభుత్వం అప్పగించింది. రాజ్యాంగ రచనలు అత్యంత ప్రామాణికంగా రచిస్తూ, బడుగు బలహీన వర్గాల వారికి తగిన హక్కులను రాజ్యాంగంలో పొందుపరిచి సామాజిక వివక్షతను రూపుమాపే ప్రయత్నం చేశారన్నారు. అలాగే స్వాతంత్ర భారత దేశపు మొట్టమొదటి న్యాయశాఖ మంత్రిగా కూడా తన సేవలను భారత జాతి నిర్మాణం కోసం అందించారు. 1956 డిసెంబర్ 6 తేదీన స్వర్గస్తులైనారు. కావున ఈరోజు మనం ఆయన వర్ధంతిని జరుపుకుంటూ దేశానికి చేసిన ఘనమైన సేవలను స్మరించుకుంటున్నామన్నారు.

సామాజిక బందీల విముక్తి ప్రదాత అంబేద్కర్

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శనీయమని, సామాజిక బందీల విముక్తి ప్రదాతగా,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా ప్రతి భారతీయుడి మనోఫలకాలపై చెరగని ముద్ర వేశారని తిరుపతి రూరల్ మండలం అవిలాల సర్పంచ్ చెందిలి వెంకట రమణ కొనియాడారు. శుక్రవారం బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా తిరుపతి రూరల్ మండలం అవిలాల పంచాయితీ పరిధిలోని అంబేద్కర్ కాలనీ దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్రహానికి తిరుపతి రూరల్ మండల సర్పంచ్ లు కోటేశ్వరరావు, పిపాసి, జానకి, లక్ష్మీ రాజా, రాజేంద్ర, శ్రీనివాసపురం సునీల్ చౌదరి రామచంద్రయ్య, గాంధీ పురం ఎంపీటీసీ జయకర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

ఆత్మస్థైర్యంతో వికలత్వాన్ని జయించవచ్చు

కెనరా బ్యాంక్ ఏజీఎం నాగరాజ రావు

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: రాష్ట్రీయ సేవా సమితి (రాస్) దివ్యాంగుల పొదుపు సంఘాల సభ్యులు, వికాస్ విహార్ విద్యార్థులు, కరకంబాడి రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు, డీఎంపీ విద్యార్థుల సంయుక్త ఆధ్వర్యంలో రాస్ సేవా నిలయంలో 200 మందితో అంతర్జాతీయ విభిన్న ప్రత్యేక ప్రతిభావంతుల దినోత్సవంను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కెనరా బ్యాంక్ ఏజీఎం నాగరాజ రావు మాట్లాడుతూ ఆత్మస్థైర్యంతో వికలత్వాన్ని జయించవచ్చునని తెలిపారు. రాస్ చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయం అన్నారు. దివ్యాంగులమని దిగులు పడాల్సిన అవసరం లేదని, ప్రపంచంలో ఎంతోమంది దివ్యాంగులు అద్భుతాలు సృష్టించి ప్రపంచ రికార్డులు నెలకొల్పారని తెలిపారు. దివ్యాంగులుగా పుట్టడానికి మేనరికాలు, మానసిక రుగ్మతలు కారణమని, మారుతున్న కాలంలో వీటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. తమ బ్యాంకు సీఎస్ఆర్ ప్రోగ్రాం క్రింద దివ్యాంగులకు అవసరమైనటువంటి పరికరాలు మరియు చదువుకోవడానికి, వ్యాపారానికి, అవసరమైన రుణాలు అందించి ప్రోత్సహించడం జరుగుతుందని, దానిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎస్.వెంకటరత్నం మాట్లాడుతూ వైకల్యం ఉన్నా ప్రతిభ కలిగి బాగా రాణిస్తున్నారని వారిని ఆదర్శంగా తీసుకొని ప్రత్యేక ప్రతిభావంతులు వైకల్యాన్ని జయించాలని పిలుపునిచ్చారు. దివ్యాంగులను పెయింటింగ్, మ్యాజిక్, యోగా వంటి ఒకేషనల్ కోర్సుల ద్వారా మామూలు పిల్లలుగా తమ సంస్థ తీర్చిదిద్దడం జరుగుతున్నదని తెలిపారు. దివ్యాంగులు విద్యార్థుల వేషధారణలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అనంతరం నిరుపేదలకు రెండు చక్రాల సైకిళ్ళు, వినికిడి పరికరాలు, చేతి కర్రలు, దుప్పట్లు, లాంగ్ హాండ్ స్టిక్స్, పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కెనరా బ్యాంకు మేనేజర్ ఉమాపతి, పొదుపు సంఘాల ప్రాజెక్టు డైరెక్టర్ నాగరాజు, వికాస్ విహార్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వై.యువరాజ్, వికాస్ విహార్ రెసిడెన్షియల్ స్కూల్ ఉపాధ్యాయ సిబ్బంది, డీఎంఆర్ సిబ్బంది, నాగేశ్వర్ రావు, బాలాజీ, మాధవి, భ్రమరాంబిక తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు బీజేపీ నేతల నివాళి

విశాలాంధ్ర-నాయుడుపేట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం నాయుడుపేట పట్టణం లోని అంబేద్కర్ విగ్రహానికి పలువురు బీజేపీ నేతలు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సమసమాజస్థాపన కోసం భారత రాజ్యాంగం నిర్మించిన మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. భారతదేశ ప్రజలకు సామాజిక న్యాయం, సమాన హక్కులను కల్పించేందుకు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కృషి చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పి.రాజశేఖర్ రెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు బొల్లకాయల విజయభాస్కర్, బిజెపి మాజీ జిల్లా కార్యదర్శి అమరావతి రామయ్య, బిజెపి నాయకులు కంట్రాతి సుందర్రావు, కృష్ణ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

గురుకులంలో గ్రూపు రాజకీయాలు వద్దు

- సిపిఐ హెచ్చరిక

విశాలాంధ్ర-బుచ్చినాయుడు కండ్రిగ: ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో విద్యను బోధించాల్సిన ఉపాధ్యాయుల మధ్య ఉన్న ప్రాంతీయ బేధంతో గురుకులంలో గ్రూపు రాజకీయాలు కి స్వస్థ పలికి విద్యార్థులు అభివృద్ధికి దృష్టి పెట్టాలని శ్రీకాళహస్తి నియోజక వర్గం సిపిఐ కార్యదర్శి జనమాల గురవయ్య హెచ్చరించారు. మండలంలోని కనమనంబేడు గ్రామంలో ఉన్న ఏకలవ్య ఆదర్శ గురుకుల పాఠశాలలో నెలకొన్న సంఘటనలపై శుక్రవారం సిపిఐ నాయకులు మండల కార్యదర్శి కత్తి ధర్మయ్య కుల సంఘాలు నాయకులు గురుకుల పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై ప్రిన్సిపల్ విద్యార్థులు చర్చలు జరిపారు. అక్కడ జరుగుతున్న సమస్యలపై విద్యార్థులను అడిగి తెలుసుకోగా విద్యార్థులు సమస్యలపై ఏకరువు పెట్టారు, విద్యార్థులు సమస్యలు వివరించడంతో నాయకులు చలించిపోయారు. దీనిపై రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ కు సమస్యలపై మెయిల్ చేశారు, అనంతరం ప్రిన్సిపాల్ ధర్మేంద్ర సింగ్ తో నాయకులు మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో చదివే విద్యార్థులు పోలీస్ స్టేషన్ వరకు ఎలా వెళ్లగలిగారు అని ప్రశ్నించారు. విద్యార్థులకు ఏమైనా జరిగి ఉంటే బాధ్యులు ఎవరు, విద్యార్థులను రెచ్చగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పాఠశాలలో విద్యార్థులు సమస్యల సుడిగుండంలో కూరుకుపోయి ఉన్నారు పట్టించుకోవాల్సినటువంటి గురుకులం సొసైటీ అధికారులు స్థానికంగా ఉన్నటువంటి ప్రిన్సిపాల్ విద్యార్థులు తమ సమస్యలను రాతపూర్వకంగా ప్రిన్సిపల్ దృష్టికి తీసుకు వెళుతున్న కనీసం పట్టించుకోకపోవడం విడ్డూరం అంటూ విమర్శించారు. విద్యార్థులకు రెండు నెలల్లో పరీక్షలు రాబోతున్న ఇప్పటికి సిలబస్ పూర్తి కావడం లేదు ఉపాధ్యాయులు చెబుతున్న సిలబస్ విద్యార్థులకు అర్థం కావడం లేదని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం ఇంటర్వ్యూల ద్వారా ఇతర రాష్ట్రాల నుంచి ఉత్తరప్రదేశ్,హర్యానా, ఒరిస్సా, బీహార్, రాష్ట్రాల నుండి పరభాష ఉపాధ్యాయులను ఎంపిక చేయడం విద్యులంగా ఉండన్నారు, తెలుగు విద్యార్థులకు భాష సమన్వయం లోపంతో విద్యార్థులు అర్థం చేసుకోలేక సతమతమవుతున్నారని వెల్లడించారు, ఉపాధ్యాయులు రెండు గ్రూపులుగా విడిపోయి విద్యార్థులను అడ్డం పెట్టుకొని గ్రూపు రాజకీయాలతో విద్యార్థులు 'పాచికలు'గా వాడుకోవడం బాధాకరమ న్నారు. రానున్న పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణుల శాతం పెంచే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని డిమాండ్ చేశారు, విద్యార్థు లకు ఇబ్బంది కలిగే విధంగా ఉపాధ్యాయులు నడుచుకున్నట్లయితే సిపిఐ ద్వారా రాస్తారోకులు ధర్నాలు చేపడతామని హెచ్చరించారు, విద్యార్థులు రెచ్చగొడుతున్న ఉపాధ్యాయులపై తగు చర్యలు తీసుకోవాలని వారిని కోరారు ఈ కార్యక్రమంలో గిరిజన నాయకుడు చందమామల కోటయ్య, దళిత నాయకుడు పులి శ్రీకాంత్, విశ్రాంత ఉద్యోగుల సంఘ నాయకులు బావులూరు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణలపై ఆలయ అధికారుల కన్నెర్ర

గొడ్డేరు స్వాధీనం మాత్రం సందిగ్ధం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి పట్టణంలోని సన్నిధివీధిలో ఆక్రమణలను తొలగించడంలో ఆలయ అధికారులు దూకుడు పెంచారు. రోడ్డుకు రెండువైపులా ఉన్న చిన్న చిన్న దుకాణాలను తొలగించారు. అంతేగాకుండా రోడ్డుపైకి వచ్చిన నిర్మాణాలను కూడా తొలగించారు. తిరిగి ఆక్రమణలు జరగకుండా ఇనుప స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ముక్కంటి ఆలయ ఈవోగా బాధ్యతలు చేపట్టిన బాపిరెడ్డి సన్నిధి వీధి ఆక్రమణల తొలగింపుపై చొరవ తీసుకున్నారు. మున్సిపల్, రెవెన్యూ, పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకొని ఆక్రమణలను తొలగించారు. తిరిగి ఆక్రమణలు జరగకుండా ఇనుప స్తంభాలను నాటించే కార్యక్రమం చేపట్టారు. ఫిబ్రవరిలో జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు జల వినాయకుడు గుడి నుంచి టూరిస్ట్ బస్టాండ్ వరకు 60 అడుగుల రోడ్డు నిర్మాణం, మధ్యలో డివైడర్లను ఏర్పాటు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అంతేగాకుండా మాస్టర్ ప్లాన్‌కు అడ్డుగా ఉన్న ఒక లాడ్జిని స్వాధీనం చేసుకోవడానికి కూడా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. సన్నిధి వీధికి సమీపంలోని ఉన్న గొడ్డేరును కొందరు ఆక్రమించి ఇళ్లు, లాడ్జీలు, ఇతర నిర్మాణాలు చేపట్టారు. ఆ స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి గతంలో ప్రయత్నాలు జరిగాయి. అక్రమ కట్టడాల కూల్చివేతకు కోర్టు నుంచి కూడా అనుమతి వచ్చింది. అయితే అప్పట్లో మున్సిపాలిటీ నాయకులు వాటాలు తీసుకుని తొలగించలేదనే ఆరోపణ బలంగా ఉంది. అభివృద్ధి చెందుతున్న ఆలయానికి గొడ్డేరు స్థలం ఎంతైనా అవసరం ఉంది. ఈ ప్రాంతాన్ని స్వాధీనం చేసుకుంటే ఆలయ పరిసరాలు పరిశుభ్రంగా ఉంటాయి. అంతేగాకుండా వాహనాల పార్కింగ్‌కు ఇబ్బందులు లేకుండా ఉంటుంది. ఈవో బాపిరెడ్డి ఆ దిశగా ఆలోచించాల్సి ఉంది.

రైతులు రెవెన్యూ సమస్యలు పరిష్కరించుకోండి

విశాలాంధ్ర-గంగవరం: ప్రభుత్వం ప్రతిష్టతమకంగా ప్రవేశ పెట్టిన రెవెన్యూ సదస్సులు రైతులు సద్వి నియోగం చేసుకోవాలని తహసీల్దార్ శివకుమార్ అన్నారు. శుక్రవారం మండ లంలోని కీలపట్ల గ్రామంలో రెవిన్యూ సదస్సు నిర్వహించడం జరిగింది. సదస్సులో మ్యూటీషన్ కొరకు 19, సర్వే కొరకు 2, డీకేటీ పట్టా కోసం 7, రహదారి కోసం 4దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు.

శ్రీవారి ఆలయం నుండి పద్మావతి అమ్మవారికి సారె

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజైన శుక్రవారం పంచమితీర్థం ఉత్సవాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి ఆలయం నుంచి సారె సమర్పించారు. ప్రతి ఏటా పంచమితీర్థం రోజున తిరుమల నుంచి సారె తీసుకెళ్లడం ఆనవాయితీగా వస్తోంది. శ్రీవారి ఆలయంలో జరిగిన కార్యక్రమంలో టీటీడీ ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు, ఈవో జె.శ్యామలరావు, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి పాల్గొన్నారు.ముందుగా శ్రీవారి ఆలయంలో ఉదయం 2.30 నుండి పరిమళాన్ని (నామకోపు, శ్రీ చూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచిలిగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన మిశ్రమం) విమాన ప్రాకారంలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం శ్రీవారి వక్షస్థల లక్ష్మీ అమ్మవారికి ఏకాంతంగా తిరుమంజనం నిర్వహించారు. ఆ తరువాత ఉదయం 4.30 గంటలకు తిరుమల శ్రీవారి ఆలయం నుంచి పసుపు, కుంకుమ, ప్రసాదాలు, తులసి, వస్త్రాలు, ఆభరణంతో కూడిన సారె ఊరేగింపు మొదలైంది. ఈ సారెను గజాలపై ఆలయ నాలుగు మాడ వీధుల గుండా ఊరేగించి అనంతరం కాలినడకన తిరుమల నుంచి తిరుపతిలోని అలిపిరి వద్దకు తీసుకెళ్లారు.

ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-వెంకటగిరి: వెంకటగిరి ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో వెంకటగిరి ఆర్ అండ్ బి డిఈ పాత కొత్త బ్రిడ్జి కూడలి వద్ద జరుగుతున్న ప్రమాదాల నివారణపై చర్యలు తీసుకోవాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. కార్యక్ర మంలో ఏఐవైఎఫ్ కార్యదర్శి జై.కృష్ణ సభ్యులు గురు పవన్, తిరుమలేష్, చందు, లోకేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయండి

విశాలాంధ్ర-గూడూరు: గూడూరు పట్టణంలోని అండర్ బ్రిడ్జి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం మాల మహానాడు గూడూరు నియోజకవర్గ కన్వీనర్ చింతల చిరంజీవి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అన్ని వర్గాల అభివృద్ధి అంబేద్కర్ రచించిన రాజ్యాంగంతోనే సాధ్యమైందని పేర్కొన్నారు. అదేవిధంగా గూడూరు పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మధుసూదన్ రావు, ఎంపీపీ గురవయ్య లు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు. గూడూరు పట్టణ సమీపంలోని గోగినేనిపురం వద్ద ఉన్న డివిజనల్ విద్యుత్ శాఖ కార్యాలయంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి విద్యుత్ శాఖ ఈఈ నరేందర్ రెడ్డి సిబ్బంది పూలమాలవేసి నివాళులర్పించారు. అంగన్వాడి పాఠశాల విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఒక ధృవతారల మనల్ని విడిచి వెళ్లారని ఆయన రాజ్యాంగంలో అందరూ సమానంగా జీవించేందుకు అనేక హక్కులు కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈలు, జేఈలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులతో రైతుల సమస్యలకు సకాలంలో పరిష్కారం

విశాలాంధ్ర-గుడిపాల: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా ఈ శుక్రవారం నిర్వహించిన రెవెన్యూ సదస్సు నారగల్లు గ్రామంలో నిర్వహించడం జరిగింది, రైతులు వారి భూ సమస్యలను మా రెవెన్యూ అధికారులు సిబ్బందికి ఈ గ్రామసభలలో అర్జీల రూపంలో సంబంధిత ఆధారాలతో మా దృష్టికి తీసుకువస్తే సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా రైతులు ముటేషన్, అడిషన్ ఆఫ్ సర్వే నంబర్, దారి కి సంబంధించిన 10 సమస్యలు రైతుల నుండి వచ్చినట్లు తహసీల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సమస్యలను ఆన్లైన్ వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసి అర్జీ ఇచ్చిన రైతులకు రసీదులు కూడా ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సమస్యల పరిష్కారానికి వెనువెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాసాయి, వీఆర్వో రాజారావు ఇతర రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సు

విశాలాంధ్ర-కార్వేటినగరం: గ్రామీణ ప్రాంతాలలో భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం ఈ నెల 6వతేది నుండి 30వ తేది వరకు రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు మండల తహసీల్దార్ కొమ్ము నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం సురేంద్రనగరంలో రెవిన్యూ సదస్సులో మ్యూటేషను, రీసర్వే,నూతనంగా వివాహం చేసుకున్న వారికి రేషన్ కార్డు లపై వినతులు వచ్చినట్లు తెలిపారు. ప్రతి అర్జీకి పరిష్కారం జరుగుతుందని తహసీల్దార్ అన్నారు. డిటి త్యాగరాజు, స్వారుపరాణి, మండల సర్వేయర్ పి.బాబు, సుబ్రహ్మణ్యం స్వామి దేవాలయం ఇవో కృష్ణనాయక్, ఆర్.ఐ కిరణ్, సచివాలయ సర్వేయర్లు, సర్పంచ్ పెరిస్వామి రెడ్డి, టిడిపి నాయకులు శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులు మరింత వేగవంతం చేయండి

స్మార్ట్ సిటీ చైర్మన్ కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

విశాలాంధ్ర-తిరుపతి: స్మార్ట్ సిటీ నిధులతో తిరుపతి నగరంలో జరుగుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయించాలని స్మార్ట్ సిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ అన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక కలెక్టరేట్ లోని సమావేశ మందిరం నందు స్మార్ట్ సిటీ ఎం.డి, నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధ్యక్షతన స్మార్ట్ సిటీ 36వ బోర్డు మీటింగ్ జరిగింది. స్మార్ట్ సిటీలో జరుగుతున్న అభివృద్ధి పనులను మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.మౌర్య సమావేశంలో వివరించారు. ఈ సమావేశంలో బోర్డు డైరెక్టర్లు జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, ఇంజనీరింగ్ చీఫ్ మరియన్న డా. రామచంద్ర రెడ్డి, డా. రమాశ్రీ పాల్గొన్నారు. బోర్డు మీటింగ్‌లో గత బోర్డు మీటింగ్ నిర్ణయాలు, అకౌంట్స్ గురించి వివరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్మార్ట్ సిటీ నిధులతో నగరంలో జరుతున్న అభివృద్ధి పనులు మరింత వేగంగా పూర్తి చేయాలన్నారు. 85 శాతం పూర్తి అయిన పనులకు నిధులు విడుదల చేసి వెంటనే పూర్తి అయ్యేలా చూడాలని అన్నారు. పెండింగ్‌లో ఉన్న వివిధ ప్రాజెక్టుల పనులలో పురోగతి ఉండాలని తెలిపారు. నగరంలో నిర్మిస్తున్న సిటీ ఆపరేషన్ సెంటర్ భవనం నిర్మాణ పనులకు నిధులు విడుదల చేసి త్వరగా పూర్తి చేయించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో స్మార్ట్ సిటీ జి.ఎం. చంద్రమౌళి, ఈఈ బి.చంద్రశేఖర్, ఏఐకామ్ ప్రతినిధి బాలాజీ, డిఈలు, స్మార్ట్ సిటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

విశాలాంధ్ర-చంద్రగిరి: చంద్రగిరి మండల ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. నాయకులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత దేశ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చారని ప్రపంచ మేధావిగా కీర్తించ బడ్డారని అతని చలవతోనే స్ఫూర్తితోనే పయనిస్తూ పేదలకు సహకరి స్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మాజీ సభ్యులు వీరంగారి రమేష్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంటు ఉపాధ్యక్షులు గౌస్ బాషా, ఏజిపల్లి బాల, వెంకటముని, నరేష్ కుమార్ నాయుడు, కోశాధికారి హరి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు రామారావు, ఎస్సీ సెల్ నాయ కులు విసిరి పాటి శంకర్, రాయలపురం మాజీ సర్పంచ్ పాలెం మనోహర్, మండే రావు, గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని పలువురు పిలుని చ్చారు. బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు శుక్రవారం శ్రీకాళహస్తిలో ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అంబేద్కర్ విగ్రహానికీ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బీఆర్ అంబేద్కర్ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన కృషిని గురించి పలువురు వివరించారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో సీనియర్ దళిత నాయకులు గుమ్మడి బాలకృష్ణ మాట్లాడుతూ... రాజ్యాంగం రచించింది అందరి కొరకు. కానీ అందులో ఫలాలు కొందరే అనుభవిస్తూ... రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పత్రం జయచంద్ర, మోదుగుల పాలెం సర్పంచ్ జయరామయ్య, సీపీఐ ఏరియా కార్యదర్శి జనమాల గురవయ్య, అడ్వకేట్ దేవి, విశ్రాంత ఉద్యోగులు అల్లం మణి, నాగరాజు, భాస్కర్, రామకృష్ణ, కాంగ్రెస్, సిద్దయ్య, గోవిందయ్య, మైనార్టీ నాయకులు లాలు భాష, మౌలానా, మభాషా, దళిత నాయకులు బావులూరి అంకయ్య, పులి ధనుంజయ, మస్తాన్, రాష్ట్ర యానాది సంఘ నాయకులు చందమామల కోటయ్య తదితరులు పాల్గొన్నారు. ఇక శ్రీకాళహస్తి జనసేన పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ కు ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జనసేన ఐటీ కో-ఆర్డినేటర్ కావలి శివకుమార్, శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు తోట గణేష్, తొట్టంబేడు మండల ఇంఛార్జి పేట చంద్ర శేఖర్, పట్టణ ప్రధాన కార్యదర్శి పేట చిరంజీవి, గరిక సురేష్, దినేష్, గంధం శ్రీనివాసులు, దుమ్ము రాయల్, హేమంత్ పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త తలపా దామోదరరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన అంబేద్కర్ వర్ధంతి వేడుకల్లో ఆ పార్టీ నేతలు కరీముల్లా, సుబ్బరామయ్య, ఆంటోనీ, ధన కుమార్, అన్సర్, చందు, పురుషోత్తం, చంద్రమౌళి, బద్రి, సురేష్ తదితరులు పాల్గొన్నారు. ఇక కాంగ్రెస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ సముద్రాల బత్తెయ్యనాయుడు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో వెంకటముని, నాగూరయ్య, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

విశాలాంధ్ర-పుత్తూరు: పుత్తూరు కార్వేటి నగరం రోడ్డులో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఎమ్మార్పీఎస్ మరియు ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు ఎంఆర్పిఎస్ తిరుపతి జిల్లా కార్యదర్శి మునివేలు, నగరి నియోజకవర్గ ఇన్చార్జి వావిళ్ల శివయ్య ఆధ్వర్యంలో కలిసికట్టుగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వావిళ్ళ శివయ్య అంబేద్కర్ గురించి మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరికీ పూజనీయుడని కొందరికి మాత్రం చెందినవారు కాదని అన్నారు. అలాగే బోధించు-సమీకరించు- పోరాడు అనే అంశాలను అవగాహన చేసుకుని ప్రతి భారతీయుడు ఆత్మగౌరవం హక్కుల కోసం పోరాడి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో పుత్తూరు మండల అధ్యక్షుడు నీరుపాకు వినోద్ కుమార్ నాయకులు దొరబాబు, శ్రీరామ్, ఎమ్మార్పీఎస్ నాయకులు పార్దు, నాదముని తదితరులు పాల్గొని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పాకాల: భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పాకాల మండలంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శుక్రవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు మహమ్మద్ రఫీ అధ్యక్షతన పాకాల శాఖాగ్రంథాలయం ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గొప్పతనాన్ని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ శాఖాధికారి రవీంద్రబాబు, మండల విద్యాశాఖ అధికారి బాబ్జీ, విశ్రాంత ఉపాధ్యాయులు ఆంజనేయులు, రామయ్య, తులసి రామ్, ప్రభు, కృష్ణమూర్తి, జయపాల్, రాజేంద్ర తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరివాడు: ఎమ్మెల్యే ఆదిమూలం

విశాలాంధ్ర-సత్యవేడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని ఎమ్మెల్యే ఆదిమూలం పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం సత్యవేడులో శుక్రవారం జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత బహుజన తాడిత పీడిత వర్గాల అభివృద్ధికై, సమ సమాజ స్థాపనకు కృషి చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రపంచ చరిత్రలో చెరగని అధ్యాయమన్నారు. నేడు భారతదేశ ప్రజలు రాజ్యాంగ ఫలాలు స్వేచ్ఛగా అనుభవిస్తున్నారు అంటే అది అంబేద్కర్ ప్రసాదించిన వరమన్నారు. ఇదే తరహాలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు మండల పార్టీ అధ్యక్షులు రఘునాథ్‌తో కలిసి స్థానిక రెవెన్యూ కార్యాలయ సమీపంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమణ, మునికృష్ణయ్య, అడ్వకేట్ రాజా, ధన, కుబేంద్రన్, అరుల్ సెల్వం, మోహన్ బాబు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

డా. బి. ఆర్ అంబేద్కర్‌కు ఘన నివాళులు

విశాలాంధ్ర-రేణిగుంట: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ట్రాన్స్పోర్టు కూడలి వద్ద గల డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి శుక్రవారం ఉదయం టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మీడియాతో మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి చేసిన సేవలు చిరస్మరణీయమని, వారు రచించిన భారత రాజ్యాంగం దేశానికి మార్గదర్శకం, దిక్సూచి అని కొనియాడారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత దేశానికి ఉపయోగపడేలా సన్మార్గంలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుబ్రహ్మణ్యం, డిపి, మహబూబ్ బాషా తదితరులు పాల్గొన్నారు.

గృహ ప్రవేశాన్నికి హాజరైన నరసింహ యాదవ్

విశాలాంధ్ర-పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు మండలం, కీళ్ళపూడి గ్రామంలో రాష్ట్ర టీడీపీ వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు డి.పద్మనాభ రాజు నూతనంగా నిర్మించిన గృహప్రవేశ శుభ కార్యక్రమాన్నికి తిరుపతి పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు జి.నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. గృహప్రవేశానికి హాజరైన తిరుపతి పార్లమెంటు టిడిపి అధ్యక్షులు జి.నరసింహా యాదవ్‌ని ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి పార్లమెంటు ఉపాధ్యక్షులు కే.సతీష్ నాయుడు, మాజీ శాసన సభ్యురాలు హేమలత, సత్యవేడు నియోజకవర్గ కోఆర్డినేటర్ శ్రీపతి బాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు బాలరాజు, పిచ్చాటూరు మండల టీడీపీ అధ్యక్షులు ఎమ్.తిరుమలై రెడ్డి, కె.వి.బి.పురం మండల టీడీపీ అధ్యక్షులు రామాంజులు నాయుడు, క్లస్టర్ ఇంఛార్జి గోపినాద్ రెడ్డి, సత్యవేడు నియోజకవర్గ యువత అధ్యక్షులు లక్ష్మీపతి రాజు, నాగలాపురం మండల టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్, క్లస్టర్ ఇంఛార్జి కుమార్, నారాయణవనం మండల టీడీపీ అధ్యక్షులు గిరి, సత్యవేడు మండల క్లస్టర్ ఇంఛార్జి శివా మరియు నియోజకవర్గ, మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ సదస్సులకు అధికారులు డుమ్మా

విశాలాంధ్ర-తిరుపతి రూరల్: తిరుపతి రూరల్ మండలంలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు తప్పనిసరిగా హాజరుకావాలని తహసీల్దార్ రామాంజనేయులు నాయక్ ఇప్పటికే అధికారులకు సర్క్యూలర్ పంపించారు. అయితే మొదటిరోజు చెర్లోపల్లిలో నిర్వహించిన సదస్సుకు ఇరిగేషన్, అటవీశాఖ, ఎండోమెంట్, మఠం ప్రతినిధులు హాజరుకాకపోవడంపై ఆర్డీవో రామ్మోహన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు సమన్వయంతో పనిచేస్తేనే భూసమస్యలను సత్వరం పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని, రాని వారికి మెమోలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

ఘనంగా అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలు

విశాలాంధ్ర-ఏర్పేడు: ఏర్పేడు మండల కేంద్రంలోని భవిత పాఠశాలలో అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలు పురస్కరించుకుని సమగ్ర శిక్ష వారి వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా దివ్యాంగుల వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారిని ప్రేమలత హాజరై మాట్లాడుతూ అంగవైకల్యం లోపం కాదని వారి ప్రోత్సహిస్తే అద్భుత ఫలితాలు అన్ని రంగాల్లో రాణిస్తారని చెప్పారు. విభిన్న ప్రతిభావంతుల కోసం ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వినియోగించుకోవాలని కోరారు ఏర్పేడు భవిత కేంద్రంలో దివ్యాంగుల కోసం ప్రత్యేక సేవలు అందిస్తున్నారని వాటిని వినియోగించుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కవితా కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ల రమాదేవి, స్వర్ణలత మాట్లాడుతూ ప్రతిరోజు పిల్లలను శ్రమ ఓర్పు వహించి పిల్లలను భవిత కేంద్రానికి పంపించడం సంతోషమని చెప్పారు. వారికి భవిత కేంద్రం ఏర్పేడు వారు ప్రత్యేక సేవలు శిక్షణ ఇస్తుందని తెలిపారు. మానసిక శారీరక లోపాలు సరిదిద్ది వారిని సమాజంలో ముందుకు ధైర్యంగా నడిపించేందుకు తమ వంతు సహకారం ఉంటుందని అందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. అదేవిధంగా దివ్యాంగుల పిల్లలను ప్రోత్సహించేందుకు వారికి ఆటల పోటీలు నిర్వహించి అ బహుమతులను కూడా అందించడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి ప్రతిభా కేంద్రం ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మోహన్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర-పిచ్చాటూరు: సత్యవేడు నియోజకవర్గం, పిచ్చాటూరు మండలం, నీరువాయి పంచాయతీ స్కూలు ఆవరణలో డా"బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామ సర్పంచ్ సుగాప్రియ వెంకటేశులు మరియు సచివాలయం కన్వీనర్ జి. తొప్పెయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహాన్నికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జి. గోవిందస్వామి, రమేష్, రాజేష్, జయశీలన్, సాైమాజ్, సౌందర్ రాజ్, మేషక్, గోవింద స్వామి తదితరులు పాల్గొన్నారు.

రైతుల భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

- కలెక్టర్ సుమిత్ కుమార్

విశాలాంధ్ర-రామకుప్పం: మండల పరిధిలోని రైతులు చాలా కాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించడానికే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ విప్ మరియు ఎంఎల్సి కంచర్ల శ్రీకాంత్ చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ తో పాటు కడా ప్రత్యేక అధికారి వికాస్ మర్మత్ పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని గొరివి మాకన పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలకు విచ్చేసిన వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా ప్రతి రైతు తాను ఎదుర్కొన్న సమస్యను పరిష్కారానికి స్వయంగా అధికారుల దృష్టికి తీసుకురావాలని తద్వారా సమస్య పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని ముఖ్యంగా రీ సర్వే ద్వారా భూమి నష్టపోయిన భూ యజమానులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని అదేవిధంగా భూమి యజమానికి తన భూమి హక్కు పై భరోసా కల్పించేందుకు అవసరమైన అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు అదేవిధంగా ఫ్రీ హోల్డ్, మ్యుటేషన్, 22ఎ, దరఖాస్తు పట్టా, అదేవిధంగా రీ సర్వే, తదితర రెవెన్యూ కు సంబంధించి రైతులు ఎదుర్కొంటున్న తమ భూముల సమస్యలను పరిష్కరించేందుకు అర్జీ ల రూపంలో అధికారులకు సమర్పించి రసీదు పొందాలని కోరారు తద్వారా సమస్య అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో సమస్య పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రైతులు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సిన అవసరం లేదని ప్రభుత్వమే ప్రజల వద్దకు వచ్చి తమ సమస్యలు పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం నియోజకవర్గంలో నెలకొన్న రెవెన్యూ సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా రెవెన్యూ సదస్సులు ఏర్పాటు చేసి సమస్యలు వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశాల మేరకు రైతులకు అందుబాటులో రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీసీ ఉపాధ్యక్షులు మునిరత్నం, డాక్టర్ సురేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఆనంద రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు ఆంజనేయ రెడ్డి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునస్వామి, సీతాపతి, చిన్ని కృష్ణ, చలపతి, మహమ్మద్ రఫీ, ఆదిల్ బాషా మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

చెవిరెడ్డి.. మతాల మధ్య చిచ్చు పెట్టడం మానుకో

మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ముస్లిం నాయకుల హితవు

విశాలాంధ్ర-పాకాల: చంద్రగిరి మాజీ శాసనసభ్యులు చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి పాకాల మండలంలో మతాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నం చేస్తున్నారని దీనిని మానుకోవాలని మైనార్టీ నాయకులు హితవు పలికారు. శుక్రవారం పట్టణంలోని ప్రైవేట్ కళ్యాణ మండపంలో ముస్లిం నాయకులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం పట్టణంలోని రామకృష్ణ థియేటర్ వద్ద రాజకీయ వ్యాఖ్యలతో కూడిన ఫ్లెక్సీ విషయంగా జరిగిన గొడవలో ఇరువర్గాలు గాయపడ్డారని అయితే చెవిరెడ్డి కుటుంబం తమ రాజకీయ లబ్ధి కోసం ముస్లిం మైనారిటీ వర్గాలపై జరిగిన దాడిగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. నిజంగా ముస్లింలపై ప్రేమ ఉంటే తన పార్టీ నాయకుల ధన దాహానికి కరెంట్ షాక్‌కు బలై మృతదేహం కడచూపుకు కూడా నోచుకోలేకపోయిన కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ఆ కుటుంబాన్ని ఆదుకొని తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న పది సంవత్సరాలలో ముస్లిం మైనార్టీ నివసించే ప్రాంతాలలో కనీసం తాగునీటి సమస్యను కూడా పరిష్కరించలేదని విమర్శించారు. కేవలం ఫోటోలకు ఫోజులు ఇవ్వడం తప్ప ముస్లింలకు ఒరగబెట్టిందేమీ లేదని విమర్శించారు.తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలే అయినప్పటికీ శాసనసభ్యులు పులివర్తి నాని మండలంలోని కరీం తుల్లా బాద్ తాగునీటి సమస్య పరిష్కారం కోసం 25 లక్షల రూపాయల తో పైప్ లైన్ నిర్మాణం ఏర్పాటు చేశారని, ఇరంగారిపల్లి గ్రామపంచాయతీ పకీరు పేటలో ఇంటింటికి త్రాగునీటి పైపులైన్ ఏర్పాటు చేశారన్నారు. దామలచెరువులోని ముస్లింలు నివసించే ప్రాంతాలకి తాగునీటి పై పులైన్ మంజూరు చేశారన్నారు. అయితే పులివర్తి నాని పై , తెలుగుదేశం పార్టీపై ముస్లింలలో వ్యతిరేకత రావడానికి బుధవారం జరిగిన గొడవను అవకాశంగా తీసుకుని మతాల మధ్య చిచ్చు పెట్టి ముస్లింలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధి పొందాలనుకోవడం దుర్మార్గమని ఇకనైనా ఇటువంటి పనులు మానుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ నాగరాజ నాయుడు, ప్రధాన కార్యదర్శి పల్గుణ కుమార్, మైనారిటీ నాయకులు జియావుద్దీన్, లతీఫ్, ఇలియాస్, మహమ్మద్ షరీఫ్, అబ్దుల్ గని, షాజహాన్, ఖాదరవల్లి, మహమ్మద్ రఫీ, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌టిఆర్ రాజుకు సన్మానం..

విశాలాంధ్ర-తిరుపతి: స్వర్గీయ నందమూరి తారక రామారావు సినీ గేయ వజ్రో త్సవ గోష్ఠి కార్యక్రమాన్ని ఇటీవల, మహాభో ది సాహిత్య వేదిక ఎస్‌వి యూనివర్సిటీలో ఘనంగా నిర్వహించింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా ఎన్‌టిఆర్ వీరాభిమాని తిరుపతి ఎన్‌టిఆర్‌ను ఆహ్వానించారు. అనారోగ్యం కారణంగా రాజు సభకు రాలేక పోయారు. ఈరోజు అనంతపురం నుండి వచ్చిన మహాబో ది అధ్యక్ష కార్య దర్శులు ఎన్‌టిఆర్ రాజుకు ఆయన స్వగృహంలో గోష్ఠి నిర్వాహకులు డా. బాల సుబ్రహ్మణ్యం ఘనంగా సన్మానించారు.

ప్రతి పాఠశాలలోనూ పేరెంట్ కమిటీ సమావేశం ఏర్పాటు చేయాలి

ఎంఈఓ విజయ్ కుమార్

విశాలాంధ్ర-కార్వేటి నగరం: మండల పరిధిలోని అన్ని ప్రాథమిక, యుపి, ఉన్నత పాఠశాలలో పేరెంట్స్ కమిటీ సమావేశం ప్రభుత్వం నిర్ణయిం చిన సమయానికి ఏర్పాటు చేయాలని మండల విద్యాశాఖ అధికారి ఎం.విజయకుమార్ అన్నారు. ప్రతి పాఠశాలలో పండుగ వాతావరణంతో ఏర్పాటు చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులతో ఉపాధ్యాయులు స్నేహభావంతో మెలగాలని కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అమలవుతున్న మెగా పేరెంట్స్ సమావేశం విజయవంతం చేయాలని కోరారు.

అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

-కలవగుంట భరత్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దామని ప్రముఖ సంఘ సేవకులు, జాతీయ వినియోగదారుల హక్కుల కమిషను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కలవగుంట భరత్ రెడ్డి పిలుపునిచ్చారు. కలవగుంట భరత్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి కలవగుంట భరత్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బాబాసాహెబ్ అంబేద్కర్ కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అతి విలువైన రాజ్యాంగాన్ని దేశ ప్రజలకు అందించారన్నారు. ఈ రాజ్యాంగాన్ని కాపాడు కోవాల్సిన బాధ్యత భావితరాలపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మునిచంద్ర, బాలు, చంద్ర, రవి, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి

విశాలాంధ్ర-పెళ్లకూరు: మండలం కానూరు గ్రామంలో కానూరు అంబేద్కర్ విగ్రహం దగ్గర కానూరు అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఆర్థికవేత, న్యాయకోవి ధుడు, అంటరానితనం వివక్షలపై అలుపెరుగని పోరాటం చేసిన భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయునికి పూలమాలలు వేసి క్రొవ్వొతులు వెలిగించి, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ ఆయనకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కానూరు అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు సంక్రాంతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పౌరులందరికి సమాన హక్కులు, సామాజిక న్యాయం వర్థించేలా గొప్ప రాజ్యాంగాన్ని రచించి, బడుగుబలహీన వర్గాల అభ్యున్నతికి చివర శ్వాస వరకు పోరాడిన డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని, ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించడం మన అందరి భాధ్యత అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు చిన్నబాబు, ఉపాధ్యాయులు హరికృష్ణ, వినయ్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

హెూంగార్డ్ సేవలు ప్రశంసనీయం: ఎస్పీ

విశాలాంధ్ర -చిత్తూరు : హెూంగార్డ్ల సంక్షేమానికి చర్యలు తీసుకుంటామని, హెూంగార్డుల సేవలు ప్రశంసనీ యమని చిత్తూరు ఎస్పీ మణికంఠ చందోల్ తెలిపారు. శుక్రవారం 62వ హెూంగార్డుల ఆవిర్భవ దినోత్సవ వేడుకలను చిత్తూరు జిల్లా ఆర్మ్ రిజర్వు పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్య అతిధిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్.పి మాట్లాడుతూ మన దేశంలో హెూం గార్డ్ వ్యవస్థ 1946 సంవత్సరంలోనే ప్రారంభం అయ్యిందని ఆ తర్వాత 1963 వ సంవత్సరంలో డిసెంబర్ 6వ తేదీన ఈ వ్యవస్థ బాధ్యతాయు తమైన పౌరులు సమాజానికి స్వచ్ఛంధ సేవ చేయు కొరకు పురుడు పోసుకుందని తెలిపారు. శాంతి భద్రతలు కాపాడటంలో, రాత్రి గస్తీ సమయంలో, సిసిటిని ఆపరేటర్లుగా ఎనలేని కృషి చేస్తున్నారని, కొన్ని సందర్భాలలో పోలీసుల కంటే హెూంగార్డ్స్ పని తీరు ఎంతో ప్రశంసించ తగినది. అనంతరం హెూంగార్డులకు నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ విజేతలకు బహుమతులు అందజేసి, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి సర్టిఫికేట్లు ప్రదానం చేసారు. పెరేడ్ ముగిసిన తరువాత నగరంలో ర్యాలీని జండా ఊపి ఎస్పీ ప్రారంభించారు. ఈ ర్యాలీ సాయుధాదళం కార్యలయంలో మొదలై పట్టణములోని గాంధీ కూడలి నుండి మరల పోలీసు కార్యాలయము వరకు కొనసాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ ఎస్.ఆర్.రాజశేఖర్ రాజు, ఎస్.బి. ఇన్స్పెక్టర్ భాస్కర్, మనో హర్, ఆర్.ఐ ఎంటిఓ భాస్కర్, ఆర్.ఐ. హెూంగార్డ్స్ చంద్రశేఖర్, ఆర్.ఎస్.ఐ.లు తదితరులు పాల్గొన్నారు.

కిశోర వికాసముపై అవగాహన పెంచండి:జెసి

విశాలాంధ్ర -చిత్తూరు: కిశోర వికాసము బాల్యవివాహాల వల్ల జరిగే అనర్థాలపై అవగాహన పెంచాలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.విద్యాధరి పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా సచివాలయంలోని జిల్లా జాయింట్ కలెక్టర్ ఛాంబర్ వద్ద గల సమావేశపు మందిరంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖాధికారి డా.ప్రభావతి దేవి సంబంధిత అధికారులతో టీనేజ్ ప్రెగ్నెన్సీ పైన సమావేశము నిర్వహించారు. ఈ సమావేశములో జాయింట్ కలెక్టర్.జి.విద్యాధరి మాట్లాడుతూ జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సంబంధిత శాఖ ల అధికారులతో సమన్వయం చేసుకొని బాల్యవివాహాల నియంత్రణకు టీనేజ్ ప్రెగ్నెన్సీ లపై దానివల్ల జరిగే అనర్థాలకు సంబంధించి ఆడపిల్లల తల్లిదండ్రులకు అవగాహన పెంచాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఏ ఎన్ ఎం, ఆశా, అంగన్వాడీ టీచర్ లు సమన్వయం తో పనిచేసి విస్తృతంగా అవగాహన కల్పించాలని తద్వారా జిల్లా లో బాల్య వివాహాలు తగ్గుతాయన్నారు. చిత్తూరు జిల్లాలో 2057 మంది టీనేజ్ ప్రెగ్నెన్సీలలో అందులో కుప్పం, పలమనేరులలో ఎక్కువ శాతం కలదనన్నారు. కిశోర వికాసం, లింగ నిష్పత్తి సంబంధిత అంశాలపై మండల స్థాయి డివిజన్ స్థాయిలో వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ, విద్యాశాఖ, పోలీసు శాఖ కార్పొరేషన్ శాఖ లతో సమావేశము నిర్వహించి కౌమార దశ బాలికలకు, చిన్న వయస్సులో గర్భం దాల్చిన వారికి అవగాహన కల్పించి వారిలో చైతన్యం తీసుకురావల్సిన ఆవశ్యకత కలదన్నారు. ప్రస్తుతం మండల స్థాయిలో కిశోర వికాసము జండర్ బేస్డ్ క్యాంపైన్లు కూడా బాల్య వివాహాలపైన అవగాహన కార్యక్రమాలు జరుగు చున్నవని ఈ సమావేశాలలో కూడా ఎక్కువగా బాల్య వివాహాల నియంత్రణపై పని చేయాలని జాయింట్ కలెక్టరు ఆదేశించారు..ఈ సమావేశంలో ఐ సి డి ఎస్ అధికారి హైమావతి,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విజయవంతంగా ముగిసిన శ్రీ పద్మావతి అమ్మవారి పంచమి తీర్థం:ఎస్పీ

చిన్న ఘటనలు జరగకుండా పోలీస్ శాఖ ఏర్పాట్లు - ఎస్పీ పర్యవేక్షణలో విజయవంతం

విశాలాంధ్ర-తిరుపతి: తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజైన పంచమి తీర్థ పుణ్య స్నానాలు ఆచరించడానికి అశేషంగా భక్త జనాలు తరలి వచ్చారు. వీరికి ఎలాంటి ఇబ్బందికర వాతావ రణం కలగకుండా భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ సుబ్బరా యుడు పర్యవేక్షించారు.అమ్మవారి పంచమితీర్థం పుణ్యస్నానాలు ఆచరించడానికి వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన భక్తులకు ఎలాంటి చిన్న ఇబ్బందులు కూడా కలగకుండా టీటీడీ ఇతర శాఖల సహకారంతో పోలీస్ శాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి విజయవంతంగా ముగింపు చేసింది, తిరుమల నుండి అమ్మవారికి వచ్చిన అమ్మవారి సారే, పసుపుకుంకుమ కార్యక్రమంలో కూడా ఎలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా ట్రాఫిక్ మరియు భక్తులకు ఇబ్బందులు కలగకుండా స్వయంగా పర్యవేక్షణ చేసి తగు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు మాట్లాడుతూ పుణ్యస్నానం ఆచరించే భక్తుల రద్దీని ముందుగానే ఊహించి దానికి అనుగుణంగా ముందస్తు ప్రణాళికతో భద్రతా ఏర్పాట్లు మొదలుకొని భక్తులకు మెరుగైన సేవలు అందించాలనే ఉద్దేశంతో ఇతర జిల్లాల నుండి కూడా పోలీస్ సిబ్బందిని విధుల నిమిత్తం ఉపయోగించడం జరిగిందన్నారు. పుణ్య స్నానం జరిగిన తర్వాత బయటకు పంపి తదుపరి హెూల్డింగ్ పాయింట్ లో ఉన్న భక్తులను పుణ్య స్నానానికి పంపడం వల్ల ఎక్కడ కూడా తొక్కిసలాటట్లు, చిన్న ఘటన కూడా జరగకుండా జరిగిందన్నారు. టీటీడీ, ఇతర శాఖల సమన్వయంతో ప్రశాంతంగా ముగి సిందనీ. దీనికి భక్తుల నుండి కూడా సహకారం ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే విధంగా ఇంకా ముందస్తు ప్రణాళి కలతో భక్తులకు మెరుగైన సేవలు అందించడానికి కృషి చేస్తామని అన్నారు.అమ్మవారి పంచమితీర్థం నందు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా గట్టి భద్రత కల్పించి, విధులను నిర్వహించిన పోలీస్ అధికారులకు మరియు సిబ్బందికి అందరికీ పేరు పేరునా జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు ధన్యవాదాలు తెలిపారు.

అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు విజయవంతం : టిటిడి ఈవో

విశాలాంధ్ర -తిరుపతి : తిరుచానూరు శ్రీ పద్మావతీ అమ్మవారి కార్తీక బ్రహ్మోత్సవాలు నవంబర్ 28 నుంచి ప్రారంభమై నేటి పంచమి తీర్థంతో విజయవంతంగా జరిగాయని టిటిడి ఈవో శ్యామల రావు తెలిపారు. ఇవాళ పంచమి తీర్థం అనంతరం శ్రీ పద్మావతీ అమ్మవారిని దర్శించుకున్నాక టిటిడి ఈవో మాట్లాడుతూ లక్షలాది భక్తులు పవిత్ర పుష్కరిణిలో చక్రస్నానం చేశారన్నారు. 9 రోజుల పాటు నిరంతరం టిటిడి ఏర్పాటు చేసిన సౌకర్యాలపై భక్తులు సంతోషాన్ని వ్యక్తం చేశారన్నారు. అమ్మవారి బ్రహ్మోత్సవాలకు వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా వాహన సేవలు, క్యూలైన్లు ఏర్పాటు, ఇంజనీరింగ్ పనులు, ఆకట్టుకునే విద్యుత్ అలంకరణలు, పుష్పాలంకరణలు, భద్రత, పార్కింగ్, విస్తృతంగా అన్నప్రసాదాలు, తాగునీరు, బాదం పాలు, వైద్య, ఆరోగ్య సేవలు అందించామన్నారు. ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని క్షేత్ర స్థాయిలో అమలు చేశామన్నారు. వేయి మంది శ్రీవారి సేవకులు విస్తృత సేవలు అందించారని ఈ సందర్భంగా అభినందించారు. జిల్లా పోలీసు అధికారులు, పంచాయతీ అధికారులు, టిటిడి అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు చేపట్టినట్లు తెలిపారు. ఎప్పటికప్పుడు బ్రహ్మోత్సవాలను విస్తృతంగా ప్రచారం చేసిన ఎలక్ట్రానిక్ అండ్ ప్రింట్ మీడియా ప్రతినిధులను, ఎస్వీబీసీ ప్రత్యక్ష ప్రసారాలను అందించిన ప్రతినిధులను ఈ సందర్భంగా అభినందించారు.

రెవెన్యూ సదస్సులో
రైతుల సమస్యలకు సకాలంలో పరిష్కారం

విశాలాంధ్ర - గుడిపాల : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన రెవెన్యూ సదస్సులో భాగంగా ఈ శుక్రవారం నిర్వహిం చిన రెవెన్యూ సదస్సు నారగల్లు గ్రామంలో నిర్వహించడం జరిగింది, రైతులు వారి భూ సమస్యలను మా రెవెన్యూ అధికారులు సిబ్బందికి ఈ గ్రామసభలలో అర్జీల రూపంలో సంబంధిత ఆధారాలతో తమ దృష్టికి తీసుకువస్తే సంబంధిత సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి రెవెన్యూ సదస్సులను నిర్వహించడం జరుగుతుందని చిత్తూరు ఆర్డీవో శ్రీనివాసులు అన్నారు. ఈ సందర్భంగా రైతులు ముటేషన్, ఆడిషన్ ఆఫ్ సర్వే నంబర్, దారికి సంబంధించిన 10 సమస్యలు రైతుల నుండి వచ్చినట్లు తహసిల్దార్ చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. సమస్యలను ఆన్లైన్ వెబ్ ల్యాండ్ నందు నమోదు చేసి అర్జీ ఇచ్చిన రైతులకు రసీదులు కూడా ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా సమస్యల పరిష్కారానికి వెనువెంటనే చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రమాసాయి, వీఆర్వో రాజారావు ఇతర రెవెన్యూ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

భావితరాలకు ఆదర్శం డాక్టర్ అంబేద్కర్
ఎపిఎస్పిడిసిఎల్ సిఎండి కె.సంతోష రావు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ భావితరాలకు ఆదర్శనీయమని ఎపిఎస్ పిడిసిఎల్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ కె. సంతోష రావు అన్నారు.ఏపిఎస్పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలో శుక్రవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సమ సమాజ స్థాపనకు ఎనలేని కృషి చేశారన్నారు.సమాజంలో శాంతిని నెలకొల్పేందుకు ఆయన కృషి అభినందనీయమని వివరించారు.సంస్థ ఉద్యోగులు ఆయన ఆశయాలకు అనుగుణంగా నడుచుకుంటూ సంస్థ అభివృద్ధికి తమవంతు చేయూతనందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్/ ప్రాజెక్ట్ (ఎఫ్ఏసి) పి.అయూబ్ ఖాన్, డైరెక్టర్/ఫైనాన్స్(ఎఫ్ఏసి) వై.లక్ష్మీనరసయ్య,చీఫ్ జనరల్ మేనేజర్లు జె. రమణాదేవి, డి.ఎస్. వరకుమార్,కె.ఆర్.ఎస్. ధర్మజ్ఞాని, కె. ఆదిశేషయ్య, పి.హెచ్. జానకిరామ్, జనరల్ మేనేజర్లు మురళి,సురేంద్ర రావు, శ్రీకాంత్, వెంకటరాజు, ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు జయరామయ్య, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

పేదలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి
-ఎమ్మెల్యే సునీల్ కుమార్

విశాలాంధ్ర-గూడూరు : గూడూరు పట్టణంలోని అశోక్ నగర్ లోని వాటర్ ట్యాంకు వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి 68వ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్, దళిత నాయకులు విగ్రహా నికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ అంబేద్కర్ సేవా సంఘం ఆధ్వర్యంలో 68వ వర్ధంతి వేడుకలు నిర్వహించిన రాజా, అతని సహచర సభ్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నానని తెలిపారు. భారత దేశ రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని ఇచ్చారని ప్రపంచ మేధావిగా కీర్తించబడ్డారని అతని చలవతోనే మేమంతా మంచి జీవితాన్ని పొందామని వారి స్ఫూర్తితోనే పయనిస్తూ పేదలకు సహకరిస్తామని తెలిపారు. త్వరలో జరగనున్న రెవెన్యూ సదస్సుల్లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ పేదలందరూ కూడా మీ యొక్క సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని మీకోసం ప్రభుత్వం వారు సదస్సులు ఏర్పాటు చేశారని తెలిపారు. మీకు ఏ కష్టం వచ్చినా సహాయపడేందుకు నేను ఉన్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేగూరు రాజేంద్ర ప్రసాద్, లాయర్ వసంత్, చెంచునారాయణ,ప్రభాకర్, ప్రతాప్, చింతల చిరంజీవి, రవి, వెంకటేశ్వర్లు, శ్రీను, అనిల్, గారా బాబు, గిరి, పురుషోత్తం, విజయ్, శివ, దళిత నాయకులు పాల్గొన్నారు.